ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 27, మార్చి 2023 | 16 పేజీలు

## వైరాలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర

పాల్గొన్న మాణిక్యరావు ఠాక్రే రేణుకాచౌదరి, రోహిత్ చౌదరి

వైరా, మార్చి26,ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మాణిక్యరావు ఠాక్రే, కేంద్ర మాజీ మమంత్రి గారపాటి



4లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 50





వేతన బకాయిల చెల్లింపుల్లో సర్కార్ దొంగాట

19వేల మంది విద్యాలెంటీర్ల ఆకలి కేకలు

బడ్జెట్ ఇస్తారు-చివరి నిముషంలో లాగేస్తున్నారు

చిరుద్యోగుల కడుపు నింపేందుకు ఐదురోజులే మిగిలుంది

# నయవంచన

అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: వారెంత..? పాపం వారి జీత మెంత..? ఎప్పుడో మూడేళ్లక్రితం వాళ్ళకివ్వాల్సిన ఓ మూడు మాసాల గౌరవవేతన బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఆడుతున్న నాటకం అమానవీయంగా ఉన్నది. ఆ అభాగ్యులు విద్యావాలంటీర్లు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 18వేల పైచిలుకు ఈ చిరుద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతుండగా., సర్కార్‌కి కనీస కనికరం లేకపోవడం బాధాకరం. లోతుల్లోకి వెళ్ళి విశ్లేషిస్తే కన్నీళ్ళాగవు. పెద్దపెద్ద కాంట్రాక్టర్లు తాము చేసిన సివిల్ వర్కులకు బిల్లులు తీసుకోకుండా ఆగుతారా ? ఒక్క రూపాయి తగ్గినా విలవిల్లాడిపోతారే. మరి ఈ స్వచ్ఛంద సన్నకారు నిరుపేదలు చేసిన పాపమేమిటో సర్కార్‌తో పాటు సభ్య సమాజం కూడా గమనించాలి.

4లో...



2 లో..




# తిలాపాపం.. తలా పిడికెడు

- అడ్డగోలు రిజిస్ట్రేషన్లు...
- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అంతా 'రామ్' రాజ్యమే..?
- అడ్డూ అదుపు లేని అక్రమాలు
- కరువైన ఉన్నతాధికారుల విచారణ..?
- కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అందరూ బాధ్యులే
- కేసీఆర్ మీటింగ్ కోసం రూ.3 లక్షలు ఎందుకు ఇచ్చాడు.?
- చర్చనీయాంశంగా మారుతున్న సబ్‌రిజిస్ట్రార్ సిత్రాలు




భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త: "నేనే బాస్... నన్నెవడు ఏం చేయలేడు... అయినా నా శాఖలో తొంగిచూసే ధైర్యం ఎవరికీ లేదు... ఎందుకంటే అందరినీ నేను అలా మేనేజ్ చేసుకుంటా కాబట్టి... డబ్బులిస్తేనే మీ అప్లికేషన్ కదులుతుంది... మేము అడిగినంత ఇచ్చుకుంటే వెంటనే మీకు రిజిస్ట్రేషన్లు చేసేస్తాం... ఇంకా విచారణలు అంటూ కాలం వెళ్లదీయం... ఎందుకంటే డబ్బులు కొట్టు... రిజిస్ట్రేషన్లు పట్టు... అన్నట్లుగా మా పని ఉంటుంది... మీరు ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దు... ఒక్కసారి మాదగ్గరికి వచ్చారు కదా... ఇక మళ్లీమళ్లీ వస్తూనే ఉంటారు... ఇంకా ఎక్కడైనా భూములు ఉంటే వాటిని కూడా కబ్జా చేసుకోండి... నా చేతిలో పెన్ ఉందిగా... నేను సంతకం చేసేస్తే చాలు... మిమ్మల్ని అడిగేవారు ఉండరు... మీరంతా ధైర్యంగా ఉండండి... కానీ నాకు ఖచ్చితంగా పర్సెంటేజ్ ఇవ్వాల్సిందే... ఎందుకంటే మా సీనియర్ సార్లు... నా పై అధికారులు, ఉన్నతస్థాయి వారిని, కింది స్థాయి వారితో పాటు రాజకీయ నాయకులను అందరినీ మేనేజ్ చేయాలంటే ఆ మాత్రం తీసుకోక తప్పదు... ఇకపై మీ ఇష్టం... ఇవ్వకపోతే మీ ఖర్మ... ఎన్నటికీ మీ ఫైల్ కదలదు... మీరు ఖచ్చితంగా భూమి కలిగిన వారే అయినా కానీ... అన్ని పత్రాలు ఉన్నా కానీ




4లో...

## ప్రయాణికులకు అందుబాటులోకి కొత్త ఏసీ స్లీపర్ బస్సులు

రాష్ట్రంలో తొలిసారిగా వాడకంలోకి తెస్తొన్న టీఎస్ఆర్టీసీ

బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా నామకరణం

నేడు లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ



16లో...

## పరవశింప చేసే పర్ణశాల

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో చారిత్ర ఇతిహాస ఆనవాళ్ళు ఎన్నో..

పర్ణశాల సందర్శనం ఆహ్లాదకరం

సీతారాముల వనవాసం ఆనవాళ్ళు పర్ణశాల సొంతం

## చిన్న మండవ మున్నేటిలో ఇసుక మాఫియా

కాసులకు కక్కుర్తి పడుతున్న వీఆర్‌ఏలు

దొంగల చేతికే తాళాలు ఇచ్చిన వైనం


లంచం ఇస్తేనే ఏట్లోకి... లేదంటే ఇంటికే...

డీడీలు కట్టినా లంచం ఇవ్వాల్సిందే

లేదంటే కూపన్స్ రాసేది లేదు

చిన్న మండవ మున్నేటిలో వీఆర్‌ఏల బాగోతం

కన్నెత్తి చూడని జిల్లా ఉన్నతాధికారులు



4లో...

## తిలా పాపం... తలా పిడికెడు...

నేను మాత్రం సంతకం చేయను... మీరు డబ్బులు ఇవ్వకపోతే మీ ఫైల్ డస్ట్‌బిన్‌కు చేరుతుంది... నేరుగా నాకు కాదు... బ్రోకర్ల ద్వారా నాకు పంపించండి... నేరుగా నేనే తీసుకుంటే బాగుండదు... ఆ పాపం నాకెందుకు బాబోయ్... మా ఏజెంట్‌లకు ఇచ్చేయండి... వారు నాకు ఇస్తారు... " ఇలా కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ గారి వ్యవహారం అనిపిస్తోంది. ఎందుకంటే ఒక సబ్ రిజిస్ట్రార్ మొత్తం జిల్లాలోని భూములపై హుకుం జారీ చేస్తుంటే... అందిన కాడికి దోచుకుంటుంటే ఉన్నతస్థాయి అధికారులు, రాజకీయ నాయకులు ఏం చేస్తున్నారంటూ జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినా మన పిచ్చి కాకపోతే దొంగతనం చేసే వాడు నేను దొంగనని చెప్పుకుంటాడా... అలానే లంచం తీసుకునే అధికారులు మేం లంచం తీసుకున్నామని చెప్తారా అంటూ ప్రజలు ఆరోపిస్తు న్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే జీతం డబ్బులు సరిపోవడం లేదో ఏమో కానీ సదరు అధికారి భారీగానే డబ్బులు దండుకుంటున్నారు. మనోడి చేతివాటం వల్ల అక్రమార్కులు కూడా బాగానే వెలుస్తున్నారు. భూ కబ్జాలు కూడా అదే రీతిలోనే జరుగుతున్నాయి. ప్రభుత్వ భూమి అయినా, ప్రైవేట్ ల్యాండ్ అయినా, అసలు అది 1/70 యాక్టు పరిధిలోకి వచ్చినా, కోర్టు స్టే వేసినా, అధికారులు అనుమతించకపోయినా మనోడు మాత్రం ఈజీగానే వాటికి రిజిస్ట్రేషన్లు చేస్తున్నాడు. తానొక్కడే తింటే అందరికీ తెలిసిపోతుందని భావించాడో ఏమో కానీ తాను తీసుకునే ముడుపుల్లో ఉన్నతస్థాయి అధికారులకు కూడా ఎరవేస్తున్నారని, అందువల్లనే అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదని చెప్తున్నారు.

'కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు, అక్రమ రిజిస్ట్రేషన్లను చూసిన వారంతా ఒక విషయం చెప్పక తప్పదు... ఎందుకంటే అందరికీ తెలిసే బాహాటంగానే... ముడుపులు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు కొత్తగూడెం అంతా కోడై కూస్తోంది. అయితే కొన్ని కొన్ని సార్లు కొంతమంది చేసే సిత్రాలను చూసి మనం ఆశ్చర్యపోక తప్పదు... ఎందుకంటే వారు తప్పు చేసినా ఎంతో ధైర్యంగా, నిజాయితీగా చేస్తారు కాబట్టి... అలాంటిదే మన సార్ ఇప్పుడు చేస్తున్నాడు... తిలా పాపం... తలా పిడికెడు... అన్నట్లు ఈ కుంభకోణంలో అందరూ దొంగలుగానే మారారు. ఒకరు కాదు ఇద్దరు కాదు... అందరూ దొంగలే అయిపోయారు. అందుకే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు మన అధికారులు అందరూ కలిసి అక్రమ సొమ్మును పంచుకొని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో అందరూ బాధ్యులే కావడంతో ఎవరూ సదరు సబ్ రిజిస్ట్రార్ చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. ఎవరైనా అతనిపై యాక్షన్ తీసుకుంటే తీగె లాగితే డొంక కదిలినట్లుగా అందరూ బయటికి వస్తారు. ఇదంతా ఎందుకు అసలు ఏం తెలియనట్లు ఉంటే సరిపోతుంది కదా అన్నట్లుగా జిల్లా ఉన్నతాధికారుల తీరును చూసి ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు.

### – కేసీఆర్ మీటింగ్ కోసం రూ.3 లక్షలు ఎందుకు ఇచ్చావ్..?

ఇటీవల సీఎం కేసీఆర్ జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా సదరు సబ్ రిజిస్ట్రార్ సార్ రూ.3 లక్షలు ఎందుకు ఇచ్చాడు. ఎమ్మెల్యే నివాసంలో రూ.3 లక్షల వ్యవహారంలో కలకలం రేపిన విషయం అందరికి తెలిసిందే. అయితే నేరుగా తాను ఇస్తున్నట్లు కాకుండా పాల్వంచలోని ఓ వ్యక్తిని మధ్యవర్తిగా ఉంచి ఆయన ద్వారా ఆ డబ్బులు ఇప్పించినట్లు తెలుస్తోంది. అయితే తాను చేస్తున్న అవినీతి అక్రమాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లను ఎవరు ప్రశ్నించవద్దనా, లేక తన అవినీతి, అక్రమాలను ఎవరు ప్రశ్నించవద్దు.. ఎమ్మెల్యే గారు కూడా చూసీ చూడనట్లుగానే ఉండాలని తనవంతుగా సీఎం పర్యటనకు ఖర్చుల నిమిత్తం ఆ డబ్బులు ఇచ్చి ఉంటారోనని ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే అసలు కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ ముడుపులు తీసుకోకుండా, అక్రమ రిజిస్ట్రేషన్లు చేయకుండా ఉంటే రూ.3 లక్షలు ఎందుకు ఇచ్చాడంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంత బాహాటంగా అందరికీ తెలిసినా ఎవరు నోరుమెదపడం లేదు. అయితే అధికార పార్టీ నాయకులు అక్రమ వెంచర్లు, భూ కబ్జాలకు సదరు అధికారి ప్రోద్బలం బాగానే ఉన్నట్లు ఈ సంఘటన గురించి తెలిసిన వారు చెప్పుకుంటున్నారు. అందుకనే సదరు అధికారి ముడుపులు తీసుకొని అక్రమ, కబ్జాలకు గురైన భూములకు కూడా రిజిస్ట్రేషన్లు చేయడం వల్లనే జంట నగరాలుగా పిలవడే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో ప్రభుత్వ భూమికి రక్షణ కరువవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### – అడ్డూ అదుపు లేని అక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది... చరిత్రలో కూడా భద్రాద్రికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. శ్రీరాముడు నడయాడిన నేల... ఆయన అరణ్యవాసం చేసిన ప్రదేశంగా పిలువబడటంతో పాటు రామరాజ్యం అంటే అది భద్రాచలం శ్రీ సీతారాముల దేవస్థానంగా పలువురు చెప్తారు. అలాంటి పుణ్యం కలిగిన గడ్డపై ఉన్న సబ్ రిజిస్ట్రార్ సార్... రాముడి పేరు పెట్టుకొని అక్రమాలకు పాల్పడటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పవిత్రత కలిగిన జిల్లాలో పనిచేస్తున్న అధికారి అక్రమాలకు పాల్పడటం వల్ల రామయ్య పేరును చెడగొడుతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అంతా 'రామ్' రాజ్యమే నడుస్తోందని, అతను చెప్పినట్లుగానే జరుగుతోందని ప్రజలు చెప్తున్నారు. ఎవరైనా సామాన్యులు కార్యాలయానికి వెళ్తే మాత్రం అన్ని పత్రాలు ఉండాలని చెప్పి రోజుల తరబడి తిప్పించుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ గారు... లంచం తీసుకొని దర్జాగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నా ఎవరూ ఎందుకు నోరు మెగపడం లేదని, ఇన్ని రోజులుగా పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారులు విచారణ చేయడానికి ఎందుకు జాప్యం వహిస్తున్నారో చెప్పాలంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### – రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అంతా 'రామ్' రాజ్యమే..?

సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం పేరు చెప్తే చాలు... అందరికీ ఒక్కటే గుర్తొస్తుంది.. అదేంటంటే లంచం ఇస్తే ఏ పనైనా జరిగిపోతుంది... అక్రమ భూములు అయినా, కబ్జా స్థలాలైనా సరే వెంటనే రిజిస్ట్రేషన్లు జరిగిపోతాయని అందరికీ తెలిసిన విషయమే. రిజిస్ట్రేషన్ కార్యాలయం అంటేనే అవినీతి, అక్రమాలు, అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే సబ్ రిజిస్ట్రార్ సార్ మాత్రం తనకేమీ తెలియదు... తన సీనియర్లు చెప్పినట్లుగానే రిజిస్ట్రేషన్లు చేస్తున్నా అంటూ తప్పించుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రిజిస్ట్రేషన్ వ్యవస్థ గురించి తెలియని అధికారిని ఎందుకు సింహాసనం ఎక్కించారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటి పన్ను రశీదులపై ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తారంటూ అడిగిన ప్రశ్నకు సదరు అధికారి ఆపసోపాలు పడుతూ... కంగారు పడుతూ... ఏం చెప్పాలో తెలియక ఏదో ఒక ఆన్సర్ చెప్తేస్తే పోతుందిలే అన్నట్లుగా... తన సీనియర్ అధికారులు చెప్పిన విధంగా, వారి అడుగుజాడల్లో నడుస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పలువురు సదరు అధికారి మాటలను విని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### – అక్రమాలకు అడ్డులేదు... రిజిస్ట్రేషన్లకు కొరత లేదు

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌గా సదరు అధికారి 2021 ఏప్రిల్ 3వ తేదీన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వ్యవసాయ భూములకు 2021 ఆగస్టు 30వ తేదీ నుంచి డీటీసీపీ అప్రూవల్, బిల్డింగ్ పర్మిషన్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఎటువంటి డీటీసీపీ అప్రూవల్ లేక, కన్వర్షన్ లేకుండా విభజించిన ప్లాట్లను ప్లాట్ ఒకింటికి రూ.50 వేల చొప్పున, కన్వర్షన్ ఉన్నటువంటి ప్లాట్లకు రూ.30 వేల చొప్పున లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 817/2/61/1/ఆ, ఇంటి నంబర్ : 23-3-1/7/ఏ/1లో సుమారు వెయ్యి చదరపు గజములు గల నివేశన స్థలం గల దానిని దస్తావేజు నంబర్ 6044/2022, ఇదేసర్వే నంబర్‌లో ఇంటి నంబర్ : 23-3-1/8/ఏ/1లో సుమారు వెయ్యి చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్: 6043/2022, ఇదే సర్వే నంబర్‌లో ఇంటి నంబర్: 23-3-1/11/ఏ/1లో సుమారు 2 వేల చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్ : 6667/2022, మరియు ఇదే సరేనఉవ నంబర్‌లో ఇంటి నంబర్ : 23-3-3/9/ఏ/1 నందు సుమారు 2 వేల చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్ : 6666/2022 మరి యు ఇదే సర్వే నంబర్‌లో 2 వేల చదరపు గజములు గల దాఖ లా అనగా మొత్తం 6 దస్తావేజులను ఎటువంటి డీటీసీపీ అప్రూ వల్, కన్వర్షన్ లేనటువంటి వాటిని సంబంధిత వ్యక్తులు సుమా రు రూ.18 లక్షలు లంచంఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించు కున్నట్లు తెలుసునతంది. ఈ దస్తావేజుల నుంచి ప్లాట్లుగా విభజించిన ఒక్కొక్క ప్లాటుకు రూ.25 వేల చొప్పున సదరు అధికారి మొత్తం 40 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం పరిధిలోని పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేట చెరువు, పిల్లవాగు ఏరియా సర్వే నంబర్ : 881లో దస్తావేజు నంబర్: 135/2020లో 1.90 ఎకరాల అనగా సుమారు 5929 చదరపు గజములకు సుమారు 8300.0 చదరపు గజములు అనగా సుమారుఎ 2371.0 చదరపు గజములకు అధనంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఒక్కొక్క ప్లాటుకు రూ.30 వేల చొప్పున ఎటువంటి కన్వర్షన్, డీటీసీపీ అప్రూవల్ లేకుండా రిజిస్ట్రేషన్ చేసియున్నారు. అట్టి దస్తావేజు నంబర్లు : 5565/2022, 5564/2022, 5504/2022, 4441/2022, 3904/2022, 3674/2022, 2360/2022, 2359/2022, 2358/2022, 2024/2022, 2023/2022, 2022/2022, 2047/2021, 1756/2021, 1755/2021, 1639/2021, 1638/2021, 1553/2021, 1552/2021, 1453/2021, 1452/2021, 1199/2021, 1119/2021, 2593/2020, 1011/2020, 794/2020 దస్తావేజుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసియున్నారు.

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్: 523/1/ఆలో దస్తావేజు నంబర్ : 4090/2012లో నుంచి సుమారు 11 ప్లాట్లును దస్తావేజు నంబర్లు 50/2023, 51/2023, 52/2023, 6676/2022 గల దస్తావేజులను ప్లాట్లు ఒక్కొంటికి రూ.25 వేలు చొప్పున లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేసియున్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ : 817/48, 817/49లో సుమారు 18 ప్లాట్లను ఎటువంటి డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేనటువంటి వాటిని పై విధంగా లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారు. అట్టి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినటువంటి దస్తావేజు నంబర్లు : 5176/2022, 4693/2022, 4564/2022, 3907/2022, 3548/2022, 3547/2022, 2858/2022, 2337/2022 నంబర్లు గల దస్తావేజులను ఈ 2022వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశారు. వీటితో పాటు సర్వే నంబర్ 887 మరియు 888లో 2022 జూలై 16వ తేదీన దస్తావేజు నంబర్లు : 5172/2022, 5172/2022, 5174/2022గల వాటిని కూడా ఎటువంటి డీటీసీసీ అప్రూవల్ లేక కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇవే కాకుండా సర్వే నంబర్లు 888, 888/1లె 2022 సంవత్సరంలో ఎలాంటి డీటీసీసీ అప్రూవల్, కన్వర్షన్ లేకుండా 19 ప్లాట్లను అక్రమంగా అధిక మొత్తంలో లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేరశారు. తెలంగాణ ప్రభుత్వం నిషేదించిన సర్వే నంబర్ 817లో ఒక్కొక్క ప్లాటుకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ జరిగింది.

జిల్లాలోని అశ్వారావుపేటలో కూడా సదరు అధికారి ఇలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడితే అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి భారీగానే డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనికి వచ్చే అశ్వారావుపేట మండ లంలోని సర్వే నంబర్ : 1174, 1174/అ/2లో సుమారు 19 ప్లాట్లు అక్రమంగా వెలిశాయి. అయితే ఈ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం డీసీసీపీ అప్రూవల్, కన్వర్షన్ ఖచ్చితంగా ఉండాలి. సదరు వ్యక్తులు వీటి రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వస్తే వారి వద్ద నుంచి భారీగానే ముడుపులు తీసుకొని ఎలాంటి డీసీపీపీ అప్రూవల్, కన్వర్షన్ లేకుండానే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అశ్వారావుపేటలో 1/70 యాక్టు పరిధిలోకి వచ్చే భూములను సైతం డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సుజాతనగర్ మండల పరిధిలోని నాయకులగూడెం గ్రామంలో 14.07.2022న దస్తావేజు నంబర్ : 5141/ 2022, 5142/ 2022, 5143/ 2022, 5125/ 2022మరియు వీటితో పాటు ఎటువంటి డీటీసీపీ అప్రూవల్/ కన్వర్షన్ లేకుండా అధిక మొత్తంలో లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అదే విధంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామంలో సర్వే నంబర్ : 790/ ఆ నందు లింకు దస్తావేజు నంబర్ : 6175/ 2019(17) ప్లాట్లను దస్తావేజు నంబర్లు : 601/ 2023, 4595/ 2022, 4895/ 2022, 4891/ 2022, 4850/ 2022, 4139/ 2022, 4135/ 2022, 4132/ 2022, 4073/ 2022, 4072/ 2022, 4071/ 2022, 4070/ 2022, 4069/ 2022, 4062/ 2022, 4068/ 2022, 4067/ 2022, 4066/ 2022 గల వాటిని మాలోత్ లింగా నుంచి ఒక్కొక్క దస్తావజుకు రూ.25 వేలు చొప్పున లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో సర్వే నంబర్ : 791/ ఆ/ 1/ 1లో దస్తావేజు నంబర్ : 2858/ 2020 దాఖలా ఎకరం 1.20 గంటలు గల దాని నుంచి 23 ప్లాట్లుగా విభజించబడిన వాటిని 24 దస్తావేజులుగా అనగా దస్తావేజు నంబర్లు 549/ 2023, 550/ 2023, 551/ 2023, 552/ 2023, 553/ 2023, 408/ 2023, 407/ 2023, 406/ 2023, 405/ 2023, 404/ 2023, 402/ 2023, 401/ 2023, 239/ 2023, 238/ 2023, 237/ 2023, 236/ 2023, 201/ 2023, 200/ 2023, 199/ 2023, 198/ 2023, 197/ 2023, 196/ 2023 గల దస్తావేజు నంబర్లు ద్వారా ఎటువంటి డీటీసీపీ అప్రూవల్/ కన్వర్షన్ లేకుండా ఒక్కొక్క దస్తావేజుకు రూ.30 వేలు చొప్పున లంచంగా తీసుకున్నారు.

### – పూర్తి విచారణ జరిపి సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్లు కొత్తగూడెం రిజిస్ట్రార్ అధికారికి కొత్తేమీ కాదు. కొత్తగూడెం, పాల్వంచ జంట నగరాల్లో అతి పెద్ద కుంభకోణం ఏదన్నా ఉంది అంటే అది అక్రమ రిజిస్ట్రేషన్లు మాత్రమే. రిజిష్టర్ గారు వారి సిబ్బంది, రిజిష్టర్ కార్యాలయం బయట ఉన్న అనధికార సిబ్బంది వారి ఆస్తుల వివరాలు బయటికి తీయాలి. కొత్తగూడెం రిజిస్ట్రార్, వారికి సహకరిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేస్తే సుమారు వెయ్యి కోట్లపైనే భూ కుంభకోణాలు బయటపడతాయి. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అవినీతి మొత్తం అధికార పార్టీ నాయకుడి కనుసన్నల్లోనే జరుగుతోంది. వాటాలు కూడా ముడుతున్నాయి. ఈ విషయం జగమెరిగిన సత్యం. నిషేదిత జాబితాల్లో ఉన్న స్థలాలకు ఇంటి నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయడం పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న విషయం కూడా బహిరంగ రహస్యమే.

### – విజిలెన్స్ విచారణ జరిపించాలి : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి. అయినా రిజిస్ట్రేషన్ అధికారిపై, సిబ్బందిపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ఉన్నతస్థాయి అధికారులకు కూడా వాటా ఉందేమో మరి. అందుకే ఎవరు నోరు మెదపడం లేదు. రిజిస్టర్ కార్యాలయంలో జరిగే అవినీతికి ప్రభుత్వంలోని పెద్దలు అండగా ఉంటున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. కిందిస్థాయి సిబ్బంది వెయ్యి, రెండు వేలు, రూ.10 వేలు వరకు లంచం తీసుకుంటే పట్టుకొని వారిపై సస్పెన్షన్ వేటు వేసే అధికారులు ఇంతపెద్ద మొత్తంలో బహిరంగంగానే అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ భారీగా లంచం తీసుకుంటున్న కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇకనైనా జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

### – 1/70యాక్టు కింద వచ్చే భూములకు ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తారు : మల్లెల రామనాథం, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి

జిల్లాలో ల్యాండ్ ఎక్కువగా 1/70 యాక్టులోనే ఉంది. అయితే అలాంటి భూములకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దు. ఎలాంటి నిర్మాణాలు కూడా చేయవద్దు. అయితే సదరు అధికారి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు. ఆయనకు తెలియదా. రిజిస్ట్రేషన్లకు ఎలాంటి నిబంధనలు వర్తిస్తాయో తెలియకుండానే అధికారి అయ్యారా. జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాలు, వ్యవసాయ భూముల కన్వర్షన్ ఈజీగా ఎలా జరుగుతోందో ఇప్పుడు తెలుస్తుంది. సదరు సబ్ రిజిస్ట్రార్‌కు డబ్బులు ఇచ్చి అక్రమార్కులు దర్జాగా రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవడం వల్లనే కొత్తగూడెం, పాల్వంచలో మరీ దారుణమైన పరిస్థితి నెలకొంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. విచారణ కూడా పారదర్శకంగానే చేయాలి. దొంగలకు విచారణ చేయమని చెప్తే వారు రాసేది కూడా దొంగలెక్కలే అవుతాయి.

# సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కామేపల్లి నాయకులు

కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని పార్లమెంట్‌కు అనర్హులుగా ప్రకటించడాన్ని నిరసిస్తూ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సత్యాగ్రహం దీక్షలో కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ ఆదివారం పాల్గొన్నారు. మాణిక్‌రావ్ ఠాక్రే, రోహిత్ చౌదరి, కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వీహెచ్‌ఆర్ , పొన్నాల జనార్ధెడ్డి, జగ్గారెడ్డి, నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగిరి ప్రీతం,ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులతో కలిసి దీక్షకు హాజరై ప్రవీణ్‌నాయక్ ప్రసంగించారు. దేశ ప్రజల కోసం పోరాడుతున్న రాహుల్‌గాంధీ గొంతును అణిచివేసేందుకు బీజేపీ కుట్రపూరితంగా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మోడీ ,అదానీ జాతీయ ఆస్తులను



బట్టబయలు చేసిందని ఆయన విమర్శించారు.

## నేరాలు-దారుణాలు

### కళాశాల ప్రహరీ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు



కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:
కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి ఖమ్మం,నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల క్రింద రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపల్ విద్యాసాగర్ ఆదివారం తెలిపారు. ఖమ్మం నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కె.వినోద్‌బాబు, ఎం.శ్రీనివాస్, డాక్టర్ అక్బర్‌పాషా, లాలయ్య, రషీద్‌లు కలిసి కళాశాలకు ప్రహరీగోడ లేకపోవటం వలన అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ పశుగణ సంచారం వల్ల హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు సైతం వాటికి ఆహారమైపోతున్నాయని, విద్యార్థుల విద్యాభ్యాసం కు తీవ్ర ఆటంకం జరుగుతున్నదని అలుగుబెల్లి దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆయన స్పందించి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద రూ.10లక్షలు కళాశాలకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనతి కాలంలోనే అందుకు సంబంధించిన నిధులను జిల్లా కలెక్టర్ ద్వారా పంపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కళాశాల ప్రిన్సిపల్ బి.విద్యాసాగర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు.

### సునంద దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, మార్చి 26, ప్రభాతవార్త
మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరి మందపాటి మహేష్‌రెడ్డి మాతృమూర్తి మందపాటి సునంద ఇటీవల అకారణ మరణం చెందారు. ఆదివారం జరిగిన సునంద దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై సునంద చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సిడిసి ఛైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, లక్కినేని వినీల్, సత్యనారాయణ, లాలు, తాజు, మన్నేతుల వెంకటేశ్వరరావు, తాటి రాజారావు తదితరులున్నారు.

### డ్రైవర్ రవిని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి,మార్చి 26,ప్రభాతవార్త:
సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన రవి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వద్ద కార్ డ్రైవర్‌గా కొద్ది రోజులు పనిచేయడం జరిగింది. ఇటీవల కాలంలో రవి ప్రమాద వశాత్తు గాయాలపాలై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, మాజీ ఆత్మ ఛైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి, కొప్పుల అప్పారావు, మారగాని గురవయ్య, బింతు సత్యనారాయణ, దేవరపల్లి రాధాబాబు, తోట చర్ల భాను ప్రకాష్,నాగుల మీర, లక్యా, ఈసోబు, అనుముల వెంకటేశ్వరరావు, మేడా జగ్గారావు, గుత్తా సత్యనారాయణ,నాయుడు, దుర్గయ్య, నాయుడు, పెద్దా మంగారావు, అరేపల్లి నాగేశ్వరరావు, భూక్యా మల్లేశ్వరరావు, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర :



పలు గ్రామాలలో ఇటీవల నూతనంగా వివాహాలు జరిగినటువంటి మరియు వివిధ రకాల వ్యాధ్యులకు గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని,అలాగే ఇటీవల మృతి చెందినటువంటి వారి కుటుంబాల వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఐనంపూడి కృష్ణమనోహర్,మాధవిలత మనమడి ఓంకార్ వేదాన్స్‌ను ఆశీర్వదించారు. గ్రామానికి వేంసూరు మండలం, బీరాపల్లి గ్రామానికి చెందిన మందపాటి వెంకటరెడ్డి, సత్యవతి దంపతుల మణుమడు సృజనా ఈశ్వర్‌రెడ్డి వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఇదే మండలంలో దిద్దుపూడి గ్రామానికి చెందిన జక్కంపూడి శ్రీనివాసరావు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోగా ఆయనను పరామర్శించారు. అదే విధంగా చీకు సత్యనారాయణమరియు తెల్లబోయిన వెంకన్న భార్య ఆనారోగ్యానికి గురైన ఇరువురిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సండ్ర ఆకాంక్షించారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన నల్లంటి శ్రీనివాసరావు ఇటీవల మరణించగా ఆయన దశ దిన కర్మకు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ అధ్యక్షులు పాలవెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షు లు రావూరి శ్రీనివాసరావ బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, ఎస్. హరికృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి, కొత్తూరు ఉప సర్పంచ్ ఒగ్గు శ్రీనివాసరెడ్డి, చల్లా రవీంధర్‌రెడ్డి, మోరంపూడి శ్రీధర్,మండలపార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు సండ్ర వెంట ఉన్నారు.

### హెల్త్ వెల్నెస్ సెంటర్లను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో



కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :
కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, బర్లగూడెం, పొన్నెకల్లు హెల్త్ వెల్నెస్ సెంటర్లను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాంబాబు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్ల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను, లక్ష్యసాధనకు తీసుకుంటున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వృత్తిపరమైన అంశాలపై సిబ్బందికి పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. మరింతగా వైద్య సేవలను అందించి అందరి మన్ననలను చూరగొని ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, ఆరోగ్య విస్తరణాధికారి బానోత్ దూప్‌సింగ్, డాక్టర్ ఉస్మాన్, ఏఎన్ఎంలు నాగేంద్రమ్మ, గురవమ్మ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నర్వనేని పెద్ద అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన పోచవరం సొసైటి అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య మాతృమూర్తి నర్వనేని సూరమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారి నివాసానికి వెళ్ళి సూరమ్మ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సండ్ర వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు, ఎంపిటిసి మర్సకట్ల మేరమ్మ, పెద్ద దర్గయ్య, కల్లూరు సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, జట్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, వెన్నవల్లి బీఆర్ఎస్ గ్రామ నాయకులు మత్తి గోపాల్, మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

అశ్వారావుపేట రూరల్ ,మార్చి 26 ప్రభాతవార్త :



స్థానిక పట్టణ రింగ్‌రోడ్డు సెంటర్‌లో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో యువకుడు అక్కడిక్కక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పేరాయిగూడెం గ్రామానికి చెందిన ప్రభాస్ (19) అనే యువకుడు తన ద్విచక్రవాహనంపై జంగారెడ్డిగూడెం వైపు ఉన్న తన మెకానిక్ షాపుకు వెళుతుండగా వెనుకనుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఎదురుగా ఉన్న లారీ క్రిందికి దూసుకువెళ్ళాడు. దీంతో ఆ వ్యక్తి మృతి చెందాడు. ప్రధాన రహదారిపై ఉదయం సమయంలో జరగడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి, బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## సీనియర్ బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తూరి సీతారామారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యాడు. అతనిని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, మరికొంతమంది నాయకులు దుమ్ముగూడెంలో అతడి ఇంటి వద్ద పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వైద్య చికిత్సలు నిర్వహించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీతారామారావు ఆరోగ్య విషయాలను వారు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ రేసులక్ష్మి, కణితి రాముడు, జానిపాషా, తునికా కామేష్, దామెర్ల శ్రీనివాస్, కెల్లా శేఖర్, పొడియం సుబ్బారావు, జిలకర్ర గంగరాజు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు రూ.30లక్షల విలువగల నూతన ముత్తంగి కవచాలు బహూకరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారా మచంద్రస్వామి వారికి ప్రతి సోమ వారం అలంకరించే ముత్తంగి అలంకారం నిమిత్తం హైద్రాబాద్‌కు చెందిన సంతోష్‌రెడ్డి దంపతులు ఆదివారం రూ.30లక్షల విలువ గల నూతన ముత్తంగి కవచా లను బహూకరిం చారు. ఆదివారం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దర్శ నార్థమై విచ్చేసిన ఈయన దర్శనాంతరం యాగ శాల వద్ద దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవీకి అందజేశారు. ఈ సందర్భంగా రమాదేవీ మాట్లాడుతూ .. ఈ కవచాలను ప్రతి సోమవారం స్వామి వారికి ధరింపజేస్తాయని తెలియజేశారు. అనంతరం దేవస్థాన ప్రాంగ ణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు సంతోష్‌రెడ్డి దంపతులకు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## చిన్న మండవ మున్నేటిలో ఇసుక మాఫియా

**చింతకాని, మార్చి 26, ప్రభాతవార్త ః**

"చెప్పేవి శ్రీ రంగ నీతులు" చేసేది ఇంకేదో" అన్నట్టు ఉంది చింతకాని మండల రెవిన్యూ అధికారులు తీరు, అక్రమాలను అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులే దొంగలకు తాళాలు ఇచ్చి వదులుతున్నట్టు ఉంది. చిన్న మండవ మున్నేటి ఇసుక మాపియా మండల పరిధిలో చిన్న మండవ గ్రామ మున్నేరులో ఇసుక కొంత మంది అధికారులకు, అనాధికారులకు కాసులు కురిపిస్తోంది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన నఅధికారులే దొంగలతో చేతులు కలిపితే ఇంకేముంది వ్యాపారానికి అడ్డూ అదుపు లేకుండా ఇద్దరు కలిసి యమ దర్జాగా జేబులు నింపుకుంటున్నారు. అక్రమ ఇసుకను అరికట్టాలని మండల రెవిన్యూ అధికాఇర వీఆర్ఏలకు విధులు కేటాయించారు. ఇదే అదునుగా భావించిన వీఆర్ఏలు జేబులు నింపుకోవడం లో తమ సత్తా చాటుతున్నారు. డీడీలు కట్టీ ఇసుక తోలుకుందామనుకున్నా గాని వీఆర్ఏలకు లంచం ఇవ్వకుంటే కూపన్స్ రాసేది లేదంటూ వీఆర్ఏలు పలువురిని బెదిరింపులకు పాల్పడుతున్న పరిస్దితులు లేకపోలేదని పలువురు బహిరంగంగానే ప్రసన్నం చేసుకోకపోతే ట్రాక్టర్లు మున్నేట్లోకి పోయే పరిస్దితి లేదని మండంలలో చర్చనీయాంశమైంది. ఈ వీఆర్ఏలకు ఒక పెద్దరింగ్ మాస్టర్ వీఆర్ఏ చిన్నమండవ కేంద్రంగా ఉండి అతని కనుసైగల్లోనే ఈ తతంగం అంతా జరుగుతుందనే పలు అనుమానాలకు తావిస్తుందని స్దాని కులు చర్చించుకుంటున్నారు. చుట్టు పక్కల గ్రామాల ట్రాక్టర్ యజమా నులను ప్రసన్నం చేసుకుని వారే ఇసుక వ్యాపారి రూపం ఎత్తి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇలా వీఆర్ఏకు సంబంధిం చిన ట్రాక్టర్‌కు ఇసుక లోడ్ చేస్తున్న సమయంలో కొందరు అసలు ఇసుక వ్యాపారులు వచ్చి వారిని ప్రశ్నించగా అక్కడికక్కడే ట్రాక్టర్‌ని వదిలి వెళ్ళిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికా రులు, రెవిన్యూ అధికారులు తెలిసి కూడా అటు వైపు కన్నెత్తి కూడా చూడ టం లేదనే ఆరోపణల బలంగా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా చిన్న మం డవ మున్నేరులో అధికారుల ఆధ్వర్యంలోనే జోరుగా సాగుతున్న ఇసుక మాఫియా చూస్తుంటే వారి బరితెగింపు ఏ స్దాయిలో ఉందో దీన్ని బట్టి చూస్తే అర్దమౌతుంద.ఇ ఇట్టి విషయాన్ని పై అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన గాని చలనం లేకుండా పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. జిల్లా ఉన్నతా ధికారులైన సదరు అక్రమార్కులపై విచారణ జరిపించి ఇసుక మాఫియాను నియంత్రించి అక్రమానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## శ్రీరామనవమికి నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 50 క్వింటాల బియ్యం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన జరిగే శ్రీరామనవమి (శ్రీసీతారాముల కళ్యాణ మహోత్స వం)కు అధిక సంఖ్యలో భక్తులు వచ్చేస్తారు కావున వారికి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం నిమిత్తం మణుగూరు చెందిన సుబ్బారావు 50 క్వింటాల బియ్యాన్ని ఆదివారం దేవస్థానం కార్యనిర్వ హణాధికారి ఎల్.రమాదేవీకి అందజేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి



చెందిన శ్రీకృష్ణచైతన్య సమితి ఆధ్వర్యంలో 3 క్వింటాల గోటితలంబ్రాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీకి అందజేశారు.

## వైరాలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర

**(మొదటి పేజీ తరువాయి..)**

రేణుకాచౌదరి, రోహిత్‌చౌదరికి వైరాలో స్థానిక అయ్యప్ప స్వావమి దేవాలయం వద్ద కాంగ్రేస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. యాత్రలో భాగంగా వచ్చిన కాంగ్రేస్ అతిధులకు ధరావత్ రామ్మూర్తినాయక్, కట్ల రంగారావు, సూరంపల్లి రామారావు, పగడాల మంజుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమైన జోడో యాత్ర స్థానిక రింగు రోడ్డు వద్దకు చేరుకోవడంతో భారీ గజమాలతో క్రేన్ ద్వారా మాణిక్యరావు ఠాక్రే, రేణుకాచౌదరికి కార్యకర్తలు వేశారు. అనంతరం యాత్ర సభా ప్రాంగణం వద్దకు చేరుకుంది. ఈ జోడోయాత్ర బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రేస్ శ్రేణులు తరలివచ్చారు. మాణిక్యరావు ఠాక్రే, రేణుకాచౌదరి, బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాహుల్‌గాంధిపై అనర్హత వేటు వేయడం పట్ల దేశ ప్రజలు బుద్ధిచెప్పి గద్దె దించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రమక్రిష్ణ, కట్ల సంతోష్, యడవల్లి క్రిష్ణ, మానవతారాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికులకు అందుబాటులోకి కొత్త ఏసీ స్లీపర్ బస్సులు

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 26 ప్రభాతవార్త:**

ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ హంగులతో తొలిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోంది. మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా ప్రజా రవాణాలో మెరుగైన సేవలు, వసుతలతో కూడిన ప్రయాణాన్ని అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సూచనల మేరకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో సంస్థ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటి విడతగా 16 ఏసీ స్లీపర్ బస్సులను వాడంలోకి తీసుకురాగా, ప్రైవేట్ బస్సులు ధీటుగా రూపొందించిన ఈ బస్సులు నేటి నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని బెంగుళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్‌లోకి విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో 16 కొత్త బస్సులను సంస్థ నడపనుంది. అదేవిధంగా ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కొత్త సూపర్ లగ్జరీ 630 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 8 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ 4 బస్సులను సంస్థ ప్రారంభించింది. వాటికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాలకు వెళ్ళే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు అత్యాధునిక హంగులతో కొత్త ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకు రావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి' గా నామకరణం చేసింది. హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని విజయవాడ మార్గంలో సోమవారం నేటి ఉదయం 9.30 నిముషములకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు.

**- కొత్త ఏసీ స్లీపర్ బస్సుల్లో ఉచిత వైఫై సదుపాయం :**

తొలిసారిగా వాడకంలోకి తెస్తొన్న ఏసీ స్లీపర్ బస్సులకు అత్యాధునిక సాంకేతికను జోడించడం జరిగింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని బస్సులో ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయాన్ని కల్పించారు. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురైతే పానిక్ బటన్‌ను నొక్కగానే టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందుతుంది. ఈ సమాచారం ద్వారా వేగంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు. 12 మీటర్ల పొడవు గల ఈ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో 30 బెర్తుల సామర్థ్యం ఉంది. బెర్త్‌ల వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది. ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ఈ బస్సుల్లో ఉచిత వైఫై సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని, గమ్యస్థానాల వివరాలు తెలిపేలా బస్సు ముందు, వెనుక ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఉంటాయని, ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యూరిటీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రతి బస్సుకు రివర్స్ అసిస్టెన్స్ కెమెరా సైతం ఉండనుంది. అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది, బస్సుల్లో మంటలు చెలరేగగానే వెంటనే అప్రమత్తం చేస్తుంది. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఈ కొత్త ఏసీ స్లీపర్ బస్సుల్లో ఉంటుంది.

## నయవంచన

**(మొదటి పేజీ తరువాయి..)**

**వేతన బకాయిల చెల్లింపుల్లో మూడేళ్ళుగా నయవంచన**

ఇది కరోనా కల్లోలంనాటి మాట. 2020 సంవత్స రం మార్చి 24 సాయంత్రం నుంచీ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ వచ్చిపడ్డ విషయం తెలియంది కాదు. అప్పటికి మూడు మాసాల నుంచీ అంటే జనవరి- 2020, ఫిబ్రవరి-2020, అలానే మార్చి నెల., ఈమూడు మాసాల గౌరవ వేతన బకాయిలను, రాష్ట్రంలోని విద్యావలెంటీర్లకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. ఒక్కొక్కరికి నెలకు రూ.12000. ఐతే కోవిడ్ సంక్షోభంతో ఆ సమయంలో వీటిని ఇవ్వడానికి వీలుకాక పెండింగ్‌లో ఉంచారు. తెలంగాణా వ్యాప్తంగా ఈ బకాయిల విలువ రూ.60 కోట్ల పైమాటే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకూ చూసుకుంటే.,భద్రాచలం సబ్‌ట్రెజరీ పరిధిలో రూ.25లక్షల36వేల338, మణుగూరు కింద రూ.28లక్షల 72వేల791, కొత్తగూడెం రూ.33లక్షల 90వేల411, ఇల్లందు రూ.21లక్షల 22వేల242, అశ్వారావుపేట సబ్‌ట్రెజరీ కింద రూ.39లక్షల33వేల 912.,మొత్తం కలిపి రూ.ఒక కోటి48లక్షల 55వేల 694 లు చెల్లించాలి. ఐతే 2021-2022 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏం చేసిందంటే.,ఈ మొత్తం బకాయిలను ఆ సంవత్సరపు బడ్జెట్‌లో పెట్టింది. ఇంకేముంది తమకు కాస్త ఊరట వస్తుందనుకున్న ఈ వాలెంటీర్లకు చివరికి నిరాశేమిగిలింది. 2021 మార్చి నెలలో వీటికి సంబంధించి సంబంధిత మండల విద్యాధికారులను బిల్లులు చేయమన్నారు. ఆమేరకు డ్రాయింగాఫీసర్లు ట్రెజరీలకు ఫైళ్ళు పంపడం, మార్చి నెల చివరిదాకా " ఎవైటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్ " అంటూ ట్రెజరీల్లో ఆ బిల్లులు పాస్‌కాకుండా హోల్డ్‌లో ఉంచటం.,మార్చి 31 వ తారీఖు అర్ధరాత్రికి "బడ్జెట్ లాప్స్ " అయి..,"క్యాన్సిల్డ్‌బై డిటీఓ" అంటూ రిమార్కులు చూపించి దగా చేయడం. ఇదీ మొదటి సంవత్సరపు సర్కార్ నిర్వాకం. మళ్ళీ 2022-2023 ఆర్థిక సంవత్సరం ప్రస్తుతం మరో వారం రోజుల్లో ముగిసిపోతుండగా.,ఇప్పుడూ అదే తంతు. బాధితులంతా మధ్యలో ఆర్థికమంత్రిని కూడా కలిసి మొరపెట్టుకుంటే ఈ సారీ బడ్జెట్‌లో పెట్టారు. ఆర్‌సి నెంబర్: 1313/ఎవై/ఈఎస్‌టిటి/ డబ్ల్యుఎస్/2019/ - జిల్లా విద్యాశాఖాదికారి వారి ప్రొసీడింగ్ తేది: 10.10.2022 ద్వారా కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని మండలాలకూ బడ్జెట్ కాపీలను అధికారికంగా పంపించారు. ఈ క్రమంలో ఎంఈఓల్ని బిల్లులు చేయమన్నారు. వారు తయారుచేసి ట్రెజరీకి పంపారు. అదే పాత పాట. "ఎవైటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్" అంటూ పక్కనపెట్టారు. ఎప్పటిలానే ఇహనోరేపో ఈ బిల్లులను పాస్‌చేసి, పేద విద్యావలెంటీర్లను ఆదుకుంటారో.,లేక పోయినసారి మాదిరే మార్చి-31వ తేదీ అర్ధరాత్రి చావుకబులు చల్లగా చెప్పి, "మీ బడ్జెట్‌ని నిలువునా మింగేశామంటూ" లాప్స్ చేసేస్తారోనని ఆందోళన పడుతున్నారు వారంతా. ఈ గడువు ముగియడానికి ఇక కేవలం ఐదు రోజులే మిగిలి ఉన్నది. వలెంటీర్లందరిలోనూ ఇప్పుడితే టెన్షన్. ఆ బకాయిల మీద ఈ కుటుంబాలెన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఇప్పుడు చెప్పండి.,దీన్ని నయవంచన కాక మరేమంటారో ? డబ్బులిచ్చేదుంటే ఇస్తామనాలి. లేకపోతే వల్లకాదని చెప్పేయాలి. ఈ విధంగా బడ్జెట్ ఆశచూపించడం.,చివరి నిముషం దాకా ఊరించడం., అన్నం కంచాన్ని కాలితో తన్నేసిన చందంగా నోటికాడ కూడు లాగేయడం. జరిగిన ఈ కధని చదువుతుంటే సగటుమనిషికెవ రికైనా కడుపు తరుక్కుపోతుంది. ఇప్పుడైనా సర్కార్ పెద్దమ నసు చేసుకోవాలి. ఈ 31 రాత్రికి ఆ నిధులను దారిమళ్ళిం చకుండా పుణ్యంకట్టు కుంటే వారి ఉసురు తగలకుండా ఉంటుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.




# ఘనంగా దర్మభిక్షం 12వ వర్దంతి

***బోనకల్, మార్చి 26, ప్రభాతవార్త :***

బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం త్యాగమూర్తి 3సారుట్ల ఎమ్మెల్యేగా గెలిచి 3సార్లు ఎంపీగా గెలిసి బడుగు బలహీనవర్గాల ప్రజల అణచివేతపై పోరాడిన మహాపోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షంగౌడ్ తనకోసం కాకుండా ప్రజల కోసం అనునిత్యం శ్రమించి కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన త్యాగమూర్తి బొమ్మగాని ధర్మబిక్షం గీత పనివారుల సంఘం రాష్ట్ర నాయకులు బంధం నాగేశ్వరరావు గౌడ్ కొనియాడారు. బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం బొమ్మగాని ధర్మబిక్షం 12వ వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ.... నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ



సాయుధ రైతాంగ పోరాటంలో అవిరాలంగా పోరాడిన చరిత్ర బొమ్మగాని ధర్మభిక్షానికి ఉందన్నారు. చాకలి ఐలమ్మలో పోరాట స్పూర్తిని నింపి దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా సామాన్యులు పోరాటం చేసేందుకుగాను శిక్షణ నిచ్చిన యోధుడు ధర్మబిక్షమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న గీత పని వారల సమస్యలను పరిష్కరించడానికి 1952లోనే గీత పని వారుల సంఘాన్ని స్దాపించి గౌడన్నల శ్రేయస్సు కొరకు అనేక చట్టాలను తీసుకువచ్చిన ఘనత ధర్మబిక్షందన్నారు. 1996లో జరిగిన 11వ లోక్ సభ ఎన్నికలలో ఫ్లోరైడ్ విషయమై 480మంది అభ్యర్థులు అయనపై పోటీ చేయగా లక్ష పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచి ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించుకున్న ఘనుడు అని ఆయన అన్నారు. ప్రరజా సమస్యల పరిష్కారమే తప్ప తనకంటూ సొంత ఆస్తిని కూడా లేని త్యాగశీలి అని ఆయన గుర్తు చేసకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియరన నాయకులు జక్కా నాగభూషణం, ముష్టికుంట్ల గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ధారగాని నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పరసగాని లక్ష్మణ్‌గౌడ్, బోనపల్లి మురళి, సురభి, నర్సరావు గౌడ్, బంధం అర్జునగౌడ్, బంధం అంబయ్య గౌడ్, రవి గౌడ్, వేణుగౌడ్, బంధం రామచంద్ర, బంధం రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం అభివృద్దిని ఆకాంక్షించే నేత 'భట్టి'

## -బిఆర్ఎస్ నాయకుల విమర్శలు సరికాదు- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

***మధిరటౌన్,మార్చి26ప్రభాతవార్త***

మధిర నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దిని ఆకాంక్షించే ప్రజాప్రతినిధిగా ఉన్న తమ నాయకుడు భట్టివిక్రమార్కపై బిఆర్ఎస్‌నాయకులు చేసిన విమర్శలు సరైనవి కావని కాంగ్రెస్‌పార్టీ మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ హితవుపలికారు. ఆదివారం మధిరలోని కాంగ్రెస్‌పార్టీకార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ శనివారం మధిరలో జరిగిన బహిరంగసభలో బిఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలకు ప్రతిగా స్పందించారు. సిఎల్‌పినాయకునిగా రాష్ట్రపార్టీముఖ్యనేతగా ఉన్న తమ నాయకుడు రాష్టవ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలపై పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసి కూడా ఎమ్మెల్యే ఎక్కడా అని ప్రశ్నించడం ను



తీవ్రంగా తప్పుపట్టారు. అకాలవర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రతిపక్షపార్టీల నాయకులు పరామర్శిస్తుంటే కనీసం ఎక్కడా కూడా కన్నెత్తిచూడని బిఆర్ఎస్ నాయకులు పంటనష్టం అంచనాపై అధికారులు ఇచ్చిన నివేదికతో సిఎం కెసిఆర్ స్పందించి పర్యటించడం జరిగిందే తప్ప వీళ్ళు చేసింది చూసింది ఏమీలేదని అన్నారు. మీరు చేసింది చెప్పుకోవడం మంచిదే కాని ఎదుటివారిని విమర్శించేముందు తామేంటో గుర్తెరిగితే బాగుంటుందని అన్నారు. ఈసమావేశంలో సీనియర్ నాయకుడు కర్నాటిరామారావు, మిర్యాలరమణగుప్త, దారాబాల రాజు, చక్రి, షేక్‌జహంగీర్, బిట్ర ఉద్దండయ్య, సర్పంచ్ పులిబండ్లచిట్టిబాబు, కోటనాగరాజు తదితరులున్నారు.

# రాహూల్‌పై అనర్హత ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం

## *-29న ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి-ఇంటింటిప్రచారంలోరాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం*

***మధిరటౌన్,మార్చి26ప్రభాతవార్త***

కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎఐసిసి అధ్యక్షుడు రాహూల్‌గాంధీపై అనర్హతవేటు వేయడం రాజ్యాంగం కల్పించిన ప్రశ్నించేహక్కుకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం అన్నారు.

ఆదివారం నియోజకవర్గంలోని మండలాలలో కొనసాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్ర మాలలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రశ్నించే ప్రతిపక్షపార్టీ ల నాయకుల గొంతును నొక్కే విధంగా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, కాంగ్రెస్‌పార్టీ మాజీ ఏఐసిసి అధ్యక్షుడు రాహూల్‌గాంధీపై అనర్హతవేటు వేయడంను తీవ్రంగా తప్పుపట్టారు. రాజకీయాలలో విమర్శలు ప్రతివిమర్శలు సహజంగా ఉంటాయన్న ఆయన కేవలం ప్రతిపక్షనాయకులను టార్గెట్‌గా చేసుకుని బిజెపి



తన ప్రాభల్యం ఉన్న రాష్టంలో పరువునష్టం దావా వేసి కావాలని శిక్షఖరారుచేయించి రాజ్యాంగం కల్పించిన ప్రశ్నించే హక్కును కాలరాసిందన్నారు. ఈఅంశం బిజెపి,కాంగ్రెస్ పార్టీ మద్య రాజకీయపర మైనప్పటికీ దేశప్రజాస్వామ్యస్ఫూర్తికి విఘాతం కలిగించేదిగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్టంలో తెలుగుదేశంపార్టీ పూర్వవైభవాన్ని సంతరించు కునే దిశగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నామని, 2023 ఎన్నికల్లో తమసత్తా చాటుతామని వాసిరెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఈనెల 29న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పార్టీ ప్రతినిధుల సభను ఖమ్మంజిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని డా.వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పార్టీ పునరేకీకరణ ప్రక్రియలో క్రియాశీలంగా మారాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, శేఖర్‌బాబులతో పాటు పలువురున్నారు.

### నేడు సీపీఐ నియోజకవర్గ విస్తృత కౌన్సిల్ సమావేశం

***బోనకల్,*** ఃనేడు సీపీఐ మధిర నియోజకవర్గ స్దాయి విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక ఎస్ఆర్‌కె కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఆదివారం తెలిపారు. ఇంటింటికి సీపీఐ జయప్రదం చేయడంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ విస్తృత సమావేశానికి సీపీఐ రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



***ఎర్రుపాలెం, మార్చి 26, ప్రభాతవార్త :***

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్దిదారులకు రూ. మొత్తం 1,67,500లు స్దానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరీ అయినటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. చెక్కులు పంపిణీ లబ్దిదారులు.... మల్లారపు కొండయ్య మామునూరు రూ. 9వేలు, ఎస్ శ్రీదేవి ఎర్రుపాలెం రూ. 18వేలు, కె రాఘవమ్మ ఎర్రుపాలెం రూ. 60వేలు, వి నర్మద నర్సింహారావు రూ. 11,500లు, ఎం సావిత్రి మీనవోలు రూ. 33వేలు, ఎస్ జమలారెడ్డి అయ్యవారిగూడెం రూ. 21వేలు, ఎల్ నాగమణి జమలాపురం రూ. 15వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, నాయకలు అనుమోలు వెంకటకృష్ణారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, షేక్ ఇస్మాయిలన, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీబాషా, బానావత్ శ్రీను, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ శ్రీను, గుడేటి బాబు, షేక్ బాజీ, దేవరకొండ ఏడుకొండలు, దేవపోగు రోసియ్య, దేవరకొండ అనీల్‌కుమార్, ఏ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి కళ్యాణం

***ఎర్రుపాలెం, మార్చి 26, ప్రభాతవార్త :***



ఓం నమో వెంకటేశాయ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్దానం జమలాపురంలో ఈ నెల 28న నిర్వహించబోవు శ్రీపద్మావతి, అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవంనకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్‌ని ఆలయ కార్య నిర్వహణాధికాఇర కొత్తూరు జగన్మోహన్‌రావు ఆదివారం ఆహ్వానించారు.

# ఘనంగా శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు

జమలాపురంలో నిర్వహించబడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు చైత్ర శుద్ద తదియ ఆదివారం ఉదయం 8గంటలకు గోపూజ కార్యక్రమం ఉదయం 10గంటలకు పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహిక ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం, స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికి ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్బంగా గంపలగూడెం మండలం, గోసవీడు గ్రామానికి చెందిన గోగులమూడి వెంకటరెడ్డి దంపతులు శ్రీ స్వామి వారికి బంగారు కాసుల పేరు (22గ్రాముల, 70మీ॥లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కె విజయకుమారి, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయదేవశర్మ, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు

- అట్టహాసంగా నాటక పోటీలు
- ముగింపు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ, మార్చి 26 - ప్రభాతవార్త:*
పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సరం ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు ఉగాది సంబురాలు ఘనంగా జరిగాయి. నాల్గవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ పాల్గొన్నారు. తెలుగు ప్రజల ప్రకృతి పండుగ ఉగాదిని పాల్వంచ కళాపరిషత్ గత 20 సంవత్సరాలుగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను తెలిపే ఉగాది పండుగను పట్టణ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. విజయవాడ కళాకారులచే ప్రదర్శించబడిన భక్త చింతామణి నాటక ప్రదర్శన ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. కుమారి యోషిత ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకుల మన్ననలను పొందింది. నాలుగు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, పట్టణ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, డాక్టర్ రావులపల్లి సునీల్‌కుమార్, కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ నామా బుచ్చయ్య, తలహార్లా లింగమూర్తి, ఎంపీ నాయుడు పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భారత్ పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలి

*కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త:*



దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని జిల్లాలో అమలు చేయడంలో అధికారులు నఇర్లక్షనయం వీడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో అధికారులను కోరారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, కార్పోరేట్ ఆస్పత్రుల్లో పేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకంలో విలీనం చేయడం జరిగిందని, ఈ పథకం పట్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాతల్లో అవగాహన లేని కారణంగా అనేక మంది నిరుపేదలు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా 2,76,786 తెల్ల రేషన్‌కార్డులు ఉంటే అందులో 8.56 లక్షల మంది లబ్దిదారులున్నారన్నారు. నేటి వరకు 2,37,060 మంది మాత్రమే ఆన్‌లైన్ చేసుకున్నారని, మిగిలిన వారందరికీ కూడా వెంటనే ఆన్‌లైన్ చేయాలని కోరారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారి విజయశాంతి

*చంద్రుగొండ, మార్చి 26 - ప్రభాతవార్త:*



మార్చి నెల వరకు కావడంతో పెండింగ్‌లో ఉన్న వాహనాలపై రోడ్ టాక్సీలు కట్టించేందుకు ఆర్టీఏ అధికారులు మండలంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అందులోని భాగంగా ఆదివారం చంద్రుగొండ మండలంలో విజయశాంతి తమ సిబ్బందితో సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రెండు ట్రాక్టర్లు, ఒక లారీపై కేసు నమోదు చేసి స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి కావాల్సిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, మరి ముఖ్యంగా రోడ్ ట్యాక్స్ కట్టకుండా రోడ్డుపై తిరుగుతున్న వాహనాలు మా తనిఖీల్లో దొరికితే మామూలు టైంలో రూపాయి కడితే సరిపోయే దానికి తనిఖీలు పట్టుబడితే రెండు రెట్లు అంటే మొత్తం మూడు రూపాయలు కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఉదాహరణకు ఒక ట్రాక్టర్‌కు రూ.5 వేలు ట్యాక్స్ ఉంటే దానికి రెండు రెట్లు ఎక్కువ మొత్తం రూ.15 వేలు కట్టాల్సి ఉంటుందన్నారు. క్రమం తప్పకుండా రోడ్ ట్యాక్స్ కడితే వారికే మంచిదన్నారు. సకాలంలో రోడ్ ట్యాక్స్‌లు చెల్లించాలని అన్నారు.

## పంటపొలాలను సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 26:** ఇటీవల కురిసిన వడగల్ల వానలకు మండల కేంద్రంలోని గోపాల్‌పూర్, చింతల పల్లి, తదితర గ్రామాల్లో రైతులు పండించిన వరి, మొక్కజొన్న, దోస, పత్తి, కూరగాయల తోటలు పూర్తిగా నష్టపోయిన రైతులను అడిగి తెలుసుకున్నారు. నష్ట పోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే రాష్ట్రం ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సిన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పింగిళి వెంకట్‌రాం నర్సింహారెడ్డి, టిపిసి సభ్యులు బొమ్మెనపల్లి అశోక్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ ఉపాధ్యాక్షులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

*ములకలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో పాల్వంచ గౌరీ ఆసుపత్రి వైద్యులు సోమరాజు దొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి ఆదివారం విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి 345 మంది హాజరవ్వగా వారికి వైద్యులు సోమరాజు దొర, శ్రీనివాస్, సింధులు వైద్యపరీక్షలు చేసి షుగర్, బీపీ, ఆస్తమా, థైరాయిడ్, జ్వరం తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సోమరాజు మాట్లాడుతూ గౌరీ హాస్పటల్ ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు 11 ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామని, కరోనా లాక్‌డౌన్ సమయంలో 15 గిరిజన గ్రామాలకు నిత్యావసరాలు సైతం అందించామని, ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్న రోగులకు మామిడిమొక్కను పంపిణీ చేశామని తెలిపారు. టీబీ వ్యాధిపై గిరిజన గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సర్పంచ్ గడ్డం భవానీ, నాతనేలు, సోయం చిన్నారి, వెల్కం నగేష్, సున్నం నగేష్, ఉకే కృష్ణ, మడకం చిరుమప్ప, భీమన్న, గుంటూరు సాయి, కొప్పుల రాంబాబు, మాదిబోయిన సత్యనారాయణ, తాటి ప్రసాద్, రవి, మిత్రసేన, గౌరి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్‌ను పరామర్శించిన యెలుగం శ్రీనివాస్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వ్యక్తిగత సహాయకులు, మాజీ కార్పొరేటర్ కొంతం మోహన్‌కు ఇటీవలే ముక్కుకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ జరుగగా విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్, కూడా డైరెక్టర్ యెలుగం శ్రీనివాస్ వారి నివాసిని వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు నంబి మురళి, దేవరరామ్ పాల్గొన్నారు.

## ఆర్ఎంపి కుటుంబానికి ఆర్థిక సాయం

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపి ఎండి సాదిక్ తల్లి జైనాభి మృతి చెందగా ఆర్ఎంపి నడికూడ అసోషియేషన్ మండల అద్యక్ష కార్యదర్శులు పాశికంటి రమేష్,బెజ్జంకి రాజెందర్‌లు ఆద్వర్యంలో పరామిర్శించి ఆర్ధిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యక్షులు దావు రాజిరెడ్డి,జిల్లా ఇంచార్జ్ ఓరుగంటి రమేష్,సలహాదారు కుసుమ శోభన్‌బాబు,కోశాదికారి మార్త సురేష్,కార్యవర్గ సభ్యులు కుసుమ రతీష్,తోటి ఆర్ఎంపిలు దాసరి జయసాగర్,యండి యాకూబ్‌పాషా,తదితరులు ఉన్నారు.

## ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిద్దాం

**నెల్లికుదురు, మార్చి 26, ప్రభాతవార్త:** గౌండ్ల,గీత వృత్తిదారులకు పేద ప్రజలకు జాతిపిత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఎంపి, ఎమ్మెల్యే ధర్మ భిక్షం ఆశయాలను కొనసాగించేందుకు ముందుకు సాగాలని గీతపని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....కామ్రెడ్ ధర్మబిక్షం 12వ వర్ధంతి మండలంలోని నైనాల స్టేజీవద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. అనంతరం గౌడ సహోదరులతో కలిసి మాట్లాడుతూ.....అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పేదల హక్కుల గొంతుకగా నిలిచిన మహానీయుడని గీతా, గౌడ వృత్తిదారులకు జాతిపిత అని కొనియాడారు.

**ప్రజాపోరు యాత్రను జయప్రధం చేయండి :** నేడు మండలంలో నిర్వహించే పోరుయాత్రకు అధిక సంఖ్యలో హాజరై జయప్రధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసంఘం జిల్లా నాయకులు చిర్ర సత్యనారాయణ, బత్తిని అజయ్, పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, నాణెం పెంటయ్య,సోమయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.



# పథకాలను గడపగడపకూ తీసుకెళ్లడమే ధ్యేయం

**- పాండురంగాపురం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం టౌన్, మార్చి 26 - ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడమే ధ్యేయం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పాండురంగాపురం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని, కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని అన్నారు. అందుకే కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు, ఒకవైపు అభివృద్ధి, ఇంకోవైపు పార్టీ అభివృద్ధి నా ధ్యేయం అని, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం కోసమే సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో ప్రబలమైన శక్తిగా గులాబీ పార్టీ మారనుందన్నారు. రూ.3 వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతుందని, పక్కా ప్రణాళికతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ముందుకు పోదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, మార్గం గురవయ్య, మహిపతి రామలింగం, కాంపెల్లి కనకేష్, మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, భూక్యా రాంబాబు, ఉండ్రాతి రవి, ఎస్వీఆర్‌కే ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్యాతండాకు ఆదర్శంగా నిలిచిన యువకుడు

*ఇల్లెందు రూరల్, మార్చి 26 - ప్రభాతవార్త:*



మండలంలోని కుగ్రామమైన దనియాలపాడులోని సేవ్యాతండాకు చెందిన ఆంగోత్ లచ్చు - లక్ష్మీ దంపతుల ద్వితీయ కుమారుడు ఆంగోత్ రాజేష్ పదో తరగతిలోనే తన తండ్రి మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు అయినటువంటి అశోక్ తన చదువును మధ్యలోనే ఆపివేసి తన తమ్ముడైన ఆంగోత్ రాజేష్‌ని పట్టుదలతో చదివించి ఇండియన్ నేవీలో ఉద్యోగాన్ని సంపాదించుకున్నాడు. ఈ కాలంలోనే అశోక్ లారీ యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. కుటుంబానికి ఎవరు అండలేని పరిస్థితిలో తన ఉద్యోగానికి రాజీనామా చేస్తానంటూ నిశ్చయించుకున్నాడు. ఆ గ్రామంలోని గ్రామ ప్రజలు తమ కుటుంబాన్ని ఎలాంటి కష్టాలు రానివ్వకుండా చూసుకుంటామని అండగా నిలబడి ఉంటామని, ఉద్యోగానికి పంపించడం జరిగింది. తాను తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. గ్రామ ప్రజలకు ఏదో విధంగా తనవంతు సహాయంగా నిలవాలని గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు తన సొంత ఖరునవలతో ఆ గ్రామానికి అండగా నిలిచాడు. గ్రామ సర్పంచ్ తిరుపతి, పెద్ద మనుషులు సేవ్యానాయక్, నగేష్, వీరన్న, వీరన్నబాబు, ఆంజనేయులు తమ కుటుంబానికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేశారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, మార్చి 26 - ప్రభాతవార్త:*



అవినీతి రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. దెబై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలోఅవినీతి పేరుకుపోయిందని, దాన్ని అంతమొందించాలని అక్రమార్కులు, అవినీతి పరులు అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలను భ్రష్ట పట్టిస్తున్నారని మండిపడనాడరు. ఎన్నికలకు ఆరునెలలు ముందు డబ్బు సంచులతో ఊర్లలో మకాం వేసి ఓట్లను డబ్బులతో కొనుగోలు చేసి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బ్యూరో క్రాట్, కార్పోరేట్ వ్యవస్థ ముసుగులో ఉండి అక్కడ సంపాదించిన అక్రమ సంపాదన పెట్టుబడిగా పెట్టి రాజకీయ వ్యభిచారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ ప్రయత్నాలు తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ, వెంకట్‌లు పాల్గొన్నారు.

# బీఎంఎస్ పోరాట ఫలితమే సీఎంపీఎఫ్‌లో జూన్ వరకు ఆన్‌లైన్ పద్ధతి అమలు

**-బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్**

*కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) నిరంతర ఆందోళనలు, పోరాట ఫలితంగా సీఎంపీఎఫ్‌లో జూన్ వరకు ఆన్‌లైన్ పద్ధతి అమలవుతుందని కమిషనర్ హామీ ఇచ్చారని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ చెప్పారు. దీనికి సంబంధించి రాంచీలో తేదీ 23.3.2023న ట్రస్టులో ఉన్న యూనియన్ నాయకులతో, సీఎంపీఎఫ్ అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని సీఎంపీఎఫ్ కార్యాలయాల్లో ఆన్‌లైన్ డీటీపీ ఎంట్రీ జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని మే 2023 వరకు పూర్తి చేసి జూన్ 2023 నుంచి సీఎంపీఎఫ్ ఆన్‌లైన్ పద్ధతిలో ప్రారంభించబడుతుందని తెలిపారు. దీనివల్ల కార్మికులు, వారి యొక్క సీఎంపీఎఫ్ ఖాతా నిర్వహణ ఆన్‌లైన్ లో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, సీఎంపీఎఫ్‌లో అవినీతిని అంతం చేయాలని బీఎంఎస్ నిరంతరం డిమాండ్‌ను తీవ్రంగా పరిగణిస్తూ ఈ విషయంపైన కేంద్ర ప్రభుత్వ బొగ్గు కార్యదర్శి అమృత్‌లాల్ మీనాకు పలుమార్లు విన్నవించడం జరిగిందని అన్నారు. బీఎంఎస్ సమిష్టి నాయకత్వంలో గత ఏడాది దేశంలో ఉన్న అన్ని సీఎంపీఎఫ్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టామని, మెమోరాండం ఇచ్చామని, వాటి ఫలితమే ఇప్పుడు ఈ మార్పు అని చెప్పారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మాధవ్ నాయక్‌తో పాటు పవన్‌కుమార్ ఉన్నారు.




## రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*పాల్వంచ టౌన్, మార్చి 26 - ప్రభాతవార్త:*



గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టిన రోజు సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా ఖాసీం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న యువసేన అనాథ శరణాలయంలో అన్నదానం చేశారు. ఖాసీం మాట్లాడుతూ... రాంచరణ్ బాబు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, నిండునూరేళ్ల ఆరోగ్యంతో ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాషా, సిద్దు, మస్తాన్, బ్రహ్మం, ఇర్ఫాన్, బాలాజీ, రసూల్, మోలా తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా సల్లం శంకర్

*చుంచుపల్లి, మార్చి 26 - ప్రభాతవార్త:*



జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడిగా విద్యానగర్ కాలనీకి చెందిన సల్లం శంకర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సల్లం శంకర్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి కొత్తగూడెం నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ రాములకు కృతజ్ఞతలు తెలిపారు. మాలమహానాడు బలోపేతానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గిద్ద శ్యాం కుమార్, ఉపాధ్యక్షుడు జూపాక రామకృష్ణ, పగిడిపల్లి శ్రీకాంత్, దాసరి అశోక్, సతీష్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## థాక్రే, రోహిత్ చౌదరిలకు స్వాగతం పలికిన ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, మార్చి 26 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గం ఈ రోజు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్య అతిథులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# ప్రాణాలు పోతున్నా..పట్టించుకోరా..

**-రహదారి దడ..తరచూ ప్రమాదాలు**

**మణుగూరు రూరల్,మార్చి 26 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-బిటిపిఎస్, భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలుసో _ంది. బిటిపిఎస్‌కు బొగ్గు సరఫరా చేస్తున్న బొగ్గు లారీలు, ఇసుల లారీల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మణుగూరు సిఎస్‌పి కాటా నుండి విజయనగరం వరకు అడుగుకో గోయ్యి, కంకరతేలిన గుంతలు, పూర్తిగా ధ్వంసం అయిన రోడ్లు ఎగుడుదిగుడుగా ప్రదాన రహదారి తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రహదారి వెంట ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. మూగ జీవాలతో పాటు అమాయక ప్రజల ప్రాణాలు మృత్యు ఢంకా మోగిస్తున్నాయి. మరికొందరు వాహనదారులు గుంటల్లో పడి గాయాలపాలైన



సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ రోడ్డుపై నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు రాకపోకలు సాగిస్తున్న రోడ్డుపై కనీసం గుంతలు పూడ్చాలన్న ఆలోచన కూడా చేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఉదయం కరకగూడెం మండల నీలాద్రిపేట గ్రామానికి చెందిన మడకం ముకేష్, మడకం సోడి ఇంగే, ముకేష్ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ద్విచక్రవాహనంపై మణుగూరు వస్తుండగా విజయనగరం వద్ద మరో ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురిలో ఇద ్దరికి తీవ్ర గాయాలు కాగా వెంటనే వారిని 108లో భద్రాచలం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ఇద్దరికి పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం. మణుగూరు బిటిపిఎస్ ప్రధాన రహదారి రోడ్డు ప్రమాదాలను నివారించలేరా.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు_న్నారు. గుంతలైనా పూడ్చండి సార్లు..కొత్తగా రోడ్డు వేయకపోయినా పర్వాలేదు.. కనీసం గుంతలైనా పూడ్చాలని..గోతుల, అధ్వాన్నంగా ఉన్న రోడ్డుపై రాకపోకలు చేయలేకపోతున్నామని..గుంతల్లో రోడ్డుపై మా కళ్లెదుటే ఎ ందరో పడి గాయాలపాలవుతున్నారని వాహనదారులు, బిటిపిఎస్ ఉద్యోగులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదు

**-మండల అధ్యక్షుడు అన్నెం సత్యాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనంతో దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం వాటిల్లదని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. కొందరు ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని వీడినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టత తగ్గదని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా పార్టీకి అండగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు.



తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల కోసం, రైతుల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల మదిలో నిలిచిపోయాయని రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్, పెన్షన్‌లు, రైతులకు ఉచిత కరెంటు, ఇలా ఎన్నో పథకాలు చిరస్థాయిగా మిగిలిపోనున్నాయని ఆ పథకాలే బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుండి నలుగురు ఎంపీటీసీలు గెలువగా .. అందులో ప్రగళ్ళపల్లి ఎంపీటీసీ మాత్రమే బయటకు వెళ్ళారని, మిగతా ముగ్గురు పార్టీతోనే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికా కామేష్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దన్నిన అప్పారావు, కణితి లక్ష్మణ్, కెల్లా శేఖర్, దామెర్ల శ్రీనివాస్, మోతుక్కూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, జిలకర్ర గంగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని సేవలో శ్రీ నృసింహసేవా వాహిని

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతూ కోటానుకోట్ల తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న భగవంతుడు భద్రాద్రి రాముడు అంటూ ఈ సంవత్సరం శ్రీ సీతారామ కళ్యాణం అలాగే 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కర పట్టాభిషేకం సందర్భంగా భద్రాద్రి విచ్చేస్తున్నటువంటి భక్తులకు శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో సుమారు 200 మంది వాలంటీర్లు గత మూడు రోజులుగా వివిధ రకాలైన సేవలను అందించనున్నారని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. ఈ భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఈ సంవత్సరం శ్రీ రామనవమి, పుష్కరపట్టాభిషేకం సందర్భంగా విచ్చేస్తున్నటువంటి భక్తులకు సేవలందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, వివిధ ప్రాంతాల నంచి వచ్చిన ఎంతోమంది శ్రీ



నృసింహాసేవాహిని సభ్యులు వాలంటీర్లుగా తమ తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. రాములోరి కళ్యాణం మరియు పుష్ఖఱ పట్టాభిషేకం వరకు తమ సేవలను అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, వాలంటీర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లోన్‌కు లబ్ధిదారుల ఎంపిక

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 26:** ఈ నెల 28న మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో 2022-23 సంవత్సరానికి గాను టీఎస్ మైనార్టీ కార్పోరేషన్ కింద లోన్ కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మణుగూరు ఎంపీడీవో కే.వీరబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 11 గంటలకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు సంబంధిత అర్హత పత్రాలు ధరఖాస్తు ఫారమ్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం , ఆదాయ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

**అశ్వాపురం,మార్చి26,ప్రభాతవార్త.**



ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ పార్లమెంటు సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం ప్రకటించడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల కమిటి తీవ్రంగా ఖండించింది. శనివారం పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశమై దేశంలో నరేంద్ర మోడీ నియంతృత్వ పోకడలను అణచివేసేందకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, 1978లో ఇందిరాగాంధీపై ఆనాటి జనతా పార్టీ అనర్హత వేటువేస్తే, 1980లో ప్రజాధరణతో ఇందిరాగాంధీ దేశప్రధానిగా పార్లమెంటులో అడుగు పెట్టారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌కు పెరుగుతున్న ప్రజాధరణను ఓర్వలేక బీజేపీ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బట్టీలగు ంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, కొండాబత్తుల ఉపేందర్, పాయం భద్రయ్య, ఎస్‌కే మోసిన్, కాకా రాములు, బాలినేని సురేష్, బచ్చు వెంకటరమణ, సబ్కా రాములు, మాదినేని నర్సి ంహారావు, చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో నవహ్నిక ధ్వజారోహణ

**-తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా అంకురార్పణ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం నవహ్నిక ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా సాయంత్రం అంకురారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి తిరుమంజనం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పరిశబ్ధక్షిణ రిత్విక్ టవరణం, రక్షాబంధనం, మత్స్యాగ్రహణం తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని జరిపించేందుకు పర్ణశాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు శేఖర్, ప్రసాద్, శివ, రాము, ఆలయ వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడి గుడి నిర్మాణానికి విరాళం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో కృష్ణుని ఆయలం నిర్మాణానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు బూరం శ్రీనివాసరావు తనవంతు సాయంగా ఆదివారం రూ.5వేలు విరాళం అందించారు. స్థానిక పెద్దలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు అఖిలభారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి డేగల ధర్మయ్య యాదవ్, డేగల భద్రం యాదవ్, నాగేశ్వరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప వ్యాపారం నాది కాదు

**- అన్ని అనుమతులతో కట్టెకోత మిషన్ నడుపుకుంటున్నాను**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణకి వ్యాపారానికి సంబంధమే లేదు**

**- గాడికొయ్య హనుమంతరావు చేసేవి తప్పుడు ఆరోపణలు**

**- విలేకరుల సమావేశంలో బండి లక్ష్మణ్ ఆవేదన**




ఖమ్మం, మార్చి 26 ప్రభాతవార్త: అక్రమ కలప వ్యాపారం నాది కాదని, అన్ని అనుమతులతో గత 25 ఏళ్లుగా కట్టెకోత మిషన్ నడుపుకుంటున్నానని, నేను బీజేపీ కార్యకర్తను, కావాలనే పార్టీకి చెడ్డపేరు తేవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బోనకల్లు గ్రామానికి చెందిన బండి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన గాడికొయ్య హనుమంతరావు నా దగ్గర పది సంవత్సరాలుగా పని చేశాడని పేర్కొన్నారు. హనుమంతరావుపై అనేక ఆరోపణలు, పోలీస్ స్టేషన్లో కేసులు అవుతుంటే పనిలో నుండి తీసేసానని, దానిని దృష్టిలో పెట్టుకొని గత 20 సంవత్సరాలుగా బీజేపీలో కార్యకర్తగా పనిచేస్తున్న నన్ను, గల్లా సత్యనారాయణను అక్రమ వ్యాపారం చేస్తున్నారనే నెపంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని దుయ్య బట్టారు. రావినూతల గ్రామంలో పెట్రోల్ బంక్ పక్కన సర్వే నెంబర్ 130ఆలో ఎకరం భూమిని పిట్టల దుర్గారావు, గాడి కొయ్య హనుమంతరావులు ఆక్రమించుకోగా అదే గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వారు ఆ స్థలం మాదని రేకులు వేసుకున్నారని అన్నారు. ఆ ఆరేకులు తను ఇచ్చాననే అనుమానంతో దుర్గారావు అనే వ్యక్తి కక్షకట్టి హనుమంతరావుతో తనపై దాడి చేయించాడని, దీనిపై బోనకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని బీజేపీలో కార్యకర్తగా పనిచేస్తున్న నాపై, జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# మానవత్వానికి మారుపేరు ఫ్రెండ్స్ యూత్ ట్రస్ట్

**-విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ**




బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం కొత్తగూడెంకు చెందిన ఫ్రెండ్స్ యూత్ ట్రస్ట్ పరీక్ష సామాగ్రి అయిన ఫ్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సులు, మెటీరియల్స్ వంటివి అందించి మానవత్వానికి మారుపేరుగా నిలిచారు. ఈ ట్రస్ట్ కరోనా, గోదావరి వరదల సమయంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు అందించి పలువురు అభాగ్యులకు ఆహారం అందించి అన్నదాతలుగా మిగిలిపోయారు. అదేవిధంగా తలసీమియా వంటి వ్యాధి సేకరణ రోగులకు వైద్య ఖర్చుల కోసం అనేక సేవా కార్యక్రమలు చేపట్టారు. మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో ఈ ఫ్రెండ్స్ యూత్ ట్రస్ట్ వారు ముందుకు సాగుతున్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యుడు నందు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి కూడా బంగారు బాట వేసుకోవాలని అందుకు కావలసిన వసతులు సమకూర్చుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. విద్య పట్ల తాము సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తాము ఇస్తున్నటువంటి ఫ్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ఎదిగేలా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని రాణించాలని అన్నారు. సుమారు 30 మంది విద్యార్థులకు పరీక్ష సమగ్రీని అందించారు. పాఠశాల హెచ్ఎం కే.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు టి.మోహన్ బాబు, బ3లు, అనురాధ, భాస్కర్, ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ ఫౌండర్ సిహెచ్.శ్రీకాంత్, సభ్యులు శివ, జస్సు, నాని, మోహన్, నందు, చేయూత ట్రస్ట్ ఫౌండర్ జక్కిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విహెచ్‌పీ అర్చక పురోహిత విభాగ్ ప్రముఖ్‌గా పవన్‌కుమార్‌శర్మ




భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా విశ్వహిందూ పరిషత్ (పీహెచ్‌పీ) అర్చక పురోహిత విభాగ్ ప్రముఖ్‌గా పవన్‌కుమార్‌శర్మ నియమితులయ్యారు. భద్రాచలం పట్టణంలోని అంబాసత్రంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అర్చక పురోహిత్ వర్గ(శిక్షణా శిబిరం) నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహ కార్యదర్శి గుమ్మళ్ళ సత్యం మాట్లాడుతూ.. మన దేవుడు పరలోకంలో కాదు మనలోనే ఉంటాడనీ, హిందూ ధర్మ రక్షణలో గ్రామీణ దళిత, గిరిజన పూజారులు, సాధు సంతులదే కీలకపాత్ర అని అన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ హిందూ కాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పూర్వ కార్యదర్శి లక్ష్మీనాధాచార్యులు, ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వరరావు, ప్రాంత ప్రచార ప్రముఖు పగడాకుల బాలస్వామి, ప్రాంత విశేష సంపర్క ప్రముఖ్ వెంకటేశ్వరరాజు, ప్రాంత అర్చక పురోహిత్ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్, ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఖమ్మం విభాగం అర్చక పురోహిత్ ప్రముఖ్ తేజావత్ రాములు నాయక్, జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు రామాయణం శర్మ, జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వరరరావు, జిల్లా కార్యాధక్షులు అవులూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా సహ కార్యదర్శి గంగాదరి సీత, జిల్లా ధర్మప్రసార్ సహ ప్రముఖ్ రామడుగు రామకృష్ణ, జిల్లా అర్చక పురోహిత్ ప్రముఖ్ పవన్, బజరంగ్దళ్ జిల్లా సాప్తాహిక్ ప్రముఖ్ గుండెబోయిన రామకృష్ణ, జిల్లా మఠముందిర్ ప్రముఖ్, నూనావత్ శంకర్, సాధూ, పాల్వంచ సంఘటన కార్యదర్వి తోట లక్ష్మీ, బజరంగ్దళ్ భద్రాచలం నగర సంయోజక్ ఎకె నాయుడు, భద్రాచలం ఉపాధ్యక్షులు తిరుపతిరావు, ఖమ్మం, భద్రాచలం, మానుకోట, ములుగు జిల్లాల నుండి 250 మంది అర్చకులు, పురోహిత్‌లు, పూజారులు, సాధు సంతులు పాల్గొన్నారు.




# మిత్రుడికి అంతిమ వీడ్కోలు పలికిన మంత్రి పువ్వాడ

**- పాడెమోసి పాత జ్ఞాపకాలను తలచుకుని కంటతడి పెట్టుకున్న మంత్రి**

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 26 ప్రభాతవార్త:



తన బాల్య మిత్రుడైన కొల్లి శ్రీధర్ అకాల మరణం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి తనను కలచివేసిందని కంటతడి పెట్టుకున్నారు. నగరంలోని శ్రీ నగర్ కాలనీ నందు తన నివాసం వద్ద ఉంచిన పార్థీవ దేహాన్ని మంత్రి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ వీడ్కోలు ఏర్పాట్లలో పాల్గొని పాడెను మోశారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా మమత వైద్య సంస్థల్లో శ్రీధర్ అందించిన సేవలను, ఆయనతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని, జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రాసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నర్సయ్యకు నెల్లూరులో ఘన సత్కారం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 26 ప్రభాతవార్త:



పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఖమ్మంకు చెందిన రచయిత, కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నర్సయ్యకు ఘనసత్కారం లభించింది. నెల్లూరు జిల్లా రచయితల సంఘం ఆధర్యంలో ఆదివారం టౌన్ హాల్లో శోభకృత్ నామ ఉగాది పురస్కారాలు, జాతీయస్థాయి కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కట్టెకోల మానవత్వాన్ని పరిమళించు అనే శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం ఆయనకు శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ, కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జీవి పూర్ణచంద్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి తదితరులు నర్సయ్యను అభినందించారు.

# బిజెపి చర్యలను ఖండించండి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల విజయ భాస్కర్‌రెడ్డి**

చర్ల ప్రభాతవార్త: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీని విమర్శిస్తూ చేసిన వాక్యలకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటులో రాహుల్‌పై అనర్హత వేటు వేయడం రాజకీయ కక్షలో భాగమే అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కోర్టు ఉత్తర్వులుపై సుప్రీం కోర్టులో సవాల్ చేయనున్నారని తెలిపారు. ఎంపీపీ కోదండ రాజయ్య, ఎంపీటీసీ మడకం పద్మ, ఇందల బుచ్చిబాబు, రుంజా రాజాలక్ష్మి పాల్గొన్నారు.




## బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మణుగూరు రూరల్,మార్చి 26 (ప్రభాతవార్త:




ఉమ్మడి ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో రేణుక చౌదరి అధ్యక్షతన హాత్ సె హాత్ జోడో యాత్ర సందర్భంగా నిర్వహించనున్న బహిరంగసభకు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో బస్సులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపి జెండా ఊపి ప్రారంభించారు.

## నిత్యవసరాలు పంపిణీ

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 26:



మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన వసంతమ్మ, రోశమ్మ అనే వృద్ధులకు ఆదివారం వీఫర్ యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు, వృద్ధులకు సహాయం అందించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు, ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 26:



మణుగూరు పట్టణంలోని పీకే-1 ఇంక్లైన్ సెంటర్‌కు చెందిన నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులకు ఆదివారం 2020-2022 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.11 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

**-మణుగూరు జడ్పీటీసీ**

**పోశం నర్సింహారావు**

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 26: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, గాలిదుమారాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో అకాల వర్షంతో కల్లాల్లో తడిసిన మర్చి, గాలి దుమారానికి మామిడి తోటల్లో రాలిన కాయలు, పూతను పరిశీలించామని ఎంతో మంది రైతులు నష్టపోయారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాల్లో పర్యటించి పంట నష్టపోయిన బాధిత రైతులు, కౌలు రైతులను ప్రభుత్వ పరంగా వారికి ఇచ్చే సహాయ, పునరావస చర్యలను త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించిచారని అన్నారు. మళ్లీ రైతులు పుంజుకుని వ్యవసాయం చేసుకునేలా అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగిందని ఇప్పటికే మండలంలో సెక్టార్ల వారీగా పంట నష్టపోయిన రైతుల వివరాలు అధికారులు సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు.



# వెంకటాపురంలో 141బెటాలియన్ సివిక్ యాక్షన్

అశ్వాపురం,మార్చి26,(ప్రభాతవార్త. భద్రాచలంలోని 141సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ మరియు అశ్వాపురం పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వెంకటాపురం పంచాయతీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 250మంది రోగులకు బెటాలియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కల్పన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం యువకులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు క్రీడాసామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తినపుడు ప్రారంభ దశలోనే నివారించుకునేందుకు కృషి చేయాలని,ఆరోగ్యం విద్యపట్ల శ్రద్ధ వహించాలని,యువత క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలని,సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారికి ఆశ్రయం కల్పించకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. మండలంలో మూడుసార్లు నిర్వహించిన సివిక్ యాక్షన్‌కు సహకరించిన సీఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్సైలు సముద్రాల జితేందర్,సురేష్‌ను అభినందించారు. వెంకటాపురం సర్పంచ్ మడకం సాధు, తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత,మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీను,బెటాలియన్ సెకండ్ కమాండెంట్ కమల్‌వీర్ యాదవ్, అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్‌కుమార్ శర్మ,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




# శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యశిబిరానికి అనూహ్యస్పందన



అశ్వాపురం,మార్చి26,(ప్రభాతవార్త. భద్రాచలం శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం అశ్వాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి ఏజెన్సీ గ్రామాలలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలనుండి అనూహ్యస్పందన లభించింది.శిబిరాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం సమక్షంలో సీఐ చెన్నూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పేదప్రజలకు చేయూత నిచ్చేందుకు వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్యపరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీచేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వైద్యులు అక్కినేని లోకేష్,సూరపనేని శ్రీకాంత్ 400మంది రోగులకు పలురకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతవాసులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు భద్రాచలంలో హాస్పిటల్ ప్రారంభించామని, వైద్యశిబిరం విజయవంతానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఉపసర్పంచ్ చందులాల్,శ్రీ శివకామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు,దిశకమిటీ చైర్మన్ అన్నపూర్ణ,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,ఎస్సై సముద్రాల జితేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,హాస్పిటల్ మేనేజర్ కొప్పుల మురళి,సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అశ్వాపురం,మార్చి26,(ప్రభాతవార్త. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధితులకు ఇండ్లవద్దనే అందజేశారు.జగ్గారంలో వి గౌతమికి 22500రూపాయలు, తురుముల గూడెంలో తేజావత్ నరేష్‌కు 11500, అబుశక్తినగర్‌లో సంగ్రు రూపావతికి 60వేలు, ఎలకలగూడెంలో కె కమలమ్మకు 21500 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నర్సింహారావు, తురుములగూడెం సర్పంచ్ ఇస్లావత్ కమల,ఈదర సత్యనారాయణ,సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి,చిలకా వెంకటరామయ్య,మంచు రామ్మూర్తి,లంకెల రమేష్,ఎస్కే నయీమ్,ఎం.డి జావెద్,ఎం.డి జిలాని తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి పేదలకు వరం

**-మానుకోట ఎంపి మాలోతు కవిత**

*మహబూబాబాద్, మార్చి26, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని కొనియాడారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు చికిత్స చేయించుకుంటే వారికి సిఎం సహాయనిధి



ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్నారన్నారు. జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన 56మంది లబ్ధిదారులకు చెక్కులతోపాటు టీకప్పులను అందజేశారు. ప్రతిరోజు కప్పును చూసినప్పుడల్లా నన్ను మీరు గుర్తుపెట్టుకోవాలని, సిఎం సహాయనిధి ఇచ్చేవరకు ఇలానే టీకప్పులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అకాలవర్షాలకు పంటనష్టపోయిన రైతులకు దేశంలో ఎక్కడాలేనివిధంగా ప్రతి ఎకరాకు రూ.10వేల ఆర్థికసహాయం చేసిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. రైతుబీమా, రైతుబంధు లాంటి అనేక రైతుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు కష్టాలు తెలిసిన గొప్ప నాయకుడిగా సిఎం కేసీఆర్ చిరస్థాయిగా వారి మనసులో నిలిచిపోయారన్నారు. కరోనా కాలంలో కూడా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా యదావిధిగా చెక్కులను పంపిణీ చేశారు. ఇంతటి వేసవిలో కూడా కాలువల నుండి నీరు చెరువుల్లోకి తీసుకరావడానికి కారణం సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, ఆకుల రమేష్, రామునాయక్, బి.రాము, గుగులోతు గణేష్, రాజేష్, తూము సత్యం, సంపత్, పొన్నాల యుగేందర్, అసిఫ్అలీ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల పోరాటంలో వివోఏలు కలసిరావాలి

*మహబూబాబాద్, (ప్రభాతవార్త)*

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు పోరాటంలో వివోఏలు కలసిరావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం వెలిశాల సుధాకర్ అధ్యక్షన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత 19సంవత్సరాలుగా మహిళలను స్వయంసహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించి రుణాలు ఇప్పించి, రికవరీలు చేయిస్తూ ఆర్థిక,సామాజిక చైతన్యాన్ని



పెంపొందించడంతోపాటు ప్రభుత్వం చేపట్టే అనేక పథకాలను ప్రజలకు చేరవేయటంలో వివోఏలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 17606 మంది వివోఏలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, వ్యక్తిగత ఖాతాలోనే వేతనాలు జమచేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల మూడురోజుల పాటు టోకేన్‌సమ్మె నిర్వహించినా ప్రభుత్వంలో ఏమాత్రం కదలిక లేనందున ఏప్రిల్ 2వరకు ఆన్‌లైన్ సేవలు బంద్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈలోపు ప్రభుత్వం స్పందించకపోతే నిరవదిక సమ్మె తప్పదని హెచ్చరించారు. అనంతరం ఎన్నుకున్న కమిటీలో జిల్లా కన్వీనర్‌గా చింత మౌనిక, కో కన్వీనర్‌లుగా నానబాల పురుషోత్తం, నీలం కృష్ణవేణిలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో స్ట్రగుల్ కమిటీ సభ్యులు శ్రీలత, లలిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రేషన్‌బియ్యం తరలింపు

**-కొనుగోలుదారులు బిహారీ కూలీలేనా-సంవత్సరాలైన సివిల్‌సప్లైలో అధికారికి బదిలీ ఉండదా**

**-రేషన్‌దుకాణంలో సన్నబియ్యం అధికధరలకు విక్రయాలు-బియ్యం తరలింపునకు ప్రధానం గ్రామీణ ప్రాంతాలే**

*మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)*

ప్రతినెల తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సివిల్‌సప్లై ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని రేషన్‌దుకాణాలల్లో డీలర్లు పంపిణీ చేయాలి. అందుకు విరుద్ధంగా కొంతమంది రేషన్‌డీలర్లు గ్రామీణ ప్రాంతాలల్లో గుట్టుచప్పుడు కాకుండా సివిల్‌సప్లైలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారుల కనుసైగల ద్వారా ప్రజల నుండి రేషన్‌బియ్యాన్ని తక్కువ ధరలకు విక్రయాలు జరుపడమే కాకుండా రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అర్ధరాత్రి 12గంటల సమయం దాటిన తర్వాత వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఇదంతా ప్రజలకు తెలిసిన విషయమే. ఇలాంటి అక్రమ బియ్యం తరలింపుపై గతంలో సంబంధిత శాఖ అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ విచారణచేసి చర్యలు తీసుకుంటామని చేతులు దులుపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇందులో కొంతమంది రేషన్‌డీలర్లు బియ్యాన్ని ప్రజలకు విక్రయాలు జరిపే సమయంలో ముందుగానే వారి వేలిముద్రలు వేయించుకొని సుమారు 30కిలోల బియ్యానికి కేజీకి రూ.3చొప్పున నగదు చెల్లించి ప్రైవేట్ వ్యక్తులకు రూ.6చొప్పున విక్రయాలు జరుపుతున్నారు. ఇది ఇలా ఉండగా ప్రతినెలా ప్రతిరేషన్ దుకాణంలో సన్నబియ్యం బహటంగానే డీలర్లు ప్రైవేట్ వ్యక్తులకు క్వింటాకు రూ.1500 నుండి 2వేల వరకు విక్రయాలు జరుపుతున్నారు. ఈ తతాంగం అంతా సివిల్‌సప్లై అధికారులకు తెలిసేఉంటుంది.దీనిపై



కొంతమంది రేషన్‌డీలర్లను వివరణ కోరగా మేము ప్రైవేట్ వ్యక్తులకు రేషన్‌బియ్యాన్ని అమ్మితే మాఒక్కరికే ఉపయోగం కాదని ఇందులో అధికారులకు కూడావాటా ఉంటుందని బహిరంగంగానే అంటున్నారు. అయినా ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న బాగోతమే కదా దీనిపై అంత పట్టింపు ఎందుకని ఎదురు ప్రశ్నలు సంధిస్తున్నారు. అధికారులకు తెలియంది ఒక్క బియ్యపు గింజ కూడా బయటకు పోదని అంటున్నారు. అంతేకాకుండా కొంతమంది బియ్యం అక్రమ దారులు పట్టపగలే ఆటోలల్లో కావాల్సిన చోటుకి క్వింటా నుండి మూడు క్వింటాల వరకు ప్రయాణికుల మధ్యలో వేసుకొని పట్టణం నడిబొడ్డున నుండి ఏమాత్రం అనుమానాలు రాకుండా విక్రయాలు జరిపిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇదే సందర్భంలో ఫలనా ఆటో, టాటాఏస్ లలో ఇన్ని క్వింటాళ్ల బియ్యం వలానా చోటుకు వెళ్తున్నాయని సమాచారం ఉంటే వెంటనే సివిల్‌సప్లై, పోలీస్ అధికారులు నిఘా వేసి అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను నిలుపుదల చేసి తనిఖీలు చేయగా బియ్యం పట్టుబడ్డప్పటికీ తూతూ మంత్రంగానే కేసులు నమోదుచేసి జరిమానాలు విదించి వారికి కావాల్సిన చేతివాటం అందిన తర్వాత సదరు వాహనాలను విడుదల చేస్తారని అక్రమదారులే తెలుపుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో అనేకం జరిగాయి. అయినా రేషన్ బియ్యం అక్రమదందా మాత్రం మూడు పువ్వులు,ఆరుకాయలుగాసాగుతూనే ఉంది.

**-సివిల్ సప్లైలో అధికారిదే రాజ్యం:**

డివిజన్‌కేంద్రంగా ఉన్న సమయం నుండి జిల్లా ఏర్పడ్డ తర్వాత కూడా ఆ అధికారి ఏ హోదాలో ఉన్నా ఆయన మాటే వేదంగా సివిల్ సప్లైశాఖలో చెల్లుబాటు అవుతుందని రేషన్‌డీలర్లతో పాటు అధికారి ద్వారా అనేక ఇబ్బందులు పడ్డ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నినెలల క్రితం సివిల్‌సప్లైలో వాటాల పంపకం సమయంలో అధికారులమద్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొన్నట్లు, సివిల్‌సప్లైలో పనిచేసే సిబ్బందిలో కూడా చర్చ జరిగింది. అయినా అధికారికి ఈ ప్రాంతంలో సంవత్సరాలపాటు విదులు నిర్వహిస్తున్నప్పటికీ బదిలీ ఉండదట. బదిలీ ఉండపోడానికి కారణం ఎంటో అని డీలర్లే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా అధికారులకు నెలవారి చేతివాటా ఇచ్చినంత కాలం పేదోళ్ల రేషన్‌బియ్యం మందిపాలు కాకతప్పదని మోసపోతున్న బాధితులు వాపోతున్నారు.




## పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

*ఇల్లందు అర్బన్, (ప్రభాతవార్త):*

ఈ నెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర నాయకులు అజ్మీర రాజునాయక్, ముద్రగడ్డ వంశీలు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ సభ ఈ నెల 29న హైద్రాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో జరుగుతుందని కార్యక్రమాన్ని కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సినియర్ నాయకులు శ్యాంతీవారి,రమేష్, దాసరి గోపాలకృష్ణ,వినిత్ పాల్గొన్నారు.

## రేపు సంత వేలం పాట

*టేకులపల్లి, (ప్రభాతవార్త):*

మండల కేంద్రమైన టేకులపల్లిలోని శ్రీ కొదండ రామలయం దేవాలయ ఆవరణలో జరిగే వారంతపు సంత వేలంపాట ఈ నెల 28న నిర్వహించబడునని టేకులపల్లి గోల్యాతండా కార్యదర్శులు సంయుక్త ప్రకటనలో అదివారం తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటలకు గోల్యాతండా గ్రామ పంచాయతీ కార్యాలయలంలో సర్పంచుల అద్యక్షతన జరిగే వేలం పాటకు రాగలరని తెలిపారు. వేలంపాటలో కమిటీ నియమించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*తిరుమలగిరి 26 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని వివేకానంద విద్యామందిర్ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం శుభమస్తు ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలిసి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఇప్పటి స్థాయిలో పోల్చుకుంటూ ఆటపాటలతో అలరించారు. ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని శాలువాలతో సన్మానించారు. అప్పటి విద్యార్థి ఇప్పుడు లెక్చరర్ అయిన మూల నవీన్‌రెడ్డి, మంచాల నవీన్, మహమ్మద్ వలి పాషా,మామిడాల రాజేష్, వేణు, నాగమల్లేష్, సమ్మయ్యలు నిర్వహించారు.

## సూర్యక్షేత్రంలో మహాసౌరయాగం



*అశ్వాపల్లి, మార్చి 26, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామున స్వామివారికి అభిషేకం, అలంకరణ నిర్వహించారు. అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి

*అశ్వాపల్లి, మార్చి 26, (ప్రభాతవార్త):*

అశ్వాపల్లిలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని జెడ్పిటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. ఆదివారం రామన్నగూడెం, సీతారాంపురం, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.


# రామదండుతో రహదారులు



అశ్వారావుపేట టౌన్ (ప్రభాతవార్త) : జై శ్రీరామ అంటూ నామస్మరణతో రహదారులన్నీ మారుమ్రోగుతున్నాయి. ఎక్కడినుండో చిన్నపిల్లలను సైతం వెంబడి తీసుకొని భద్రాచల పుణ్యక్షేత్రంలో జరిగే శ్రీరామనవమి వేడుకలను తిలకించేందుకు భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో కాలినడకన పయనం సాగిస్తున్నారు. ఈ విషయం ఆదివారం పట్టణ కేంద్రంలో ప్రభాతవార్తకు కనిపించగానే క్లిక్‌మనిపించాడు. భక్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని వేగవరం, జంగారెడ్డిగూడెం, గోపాలపురం, ద్వారకాతిరుమల, చింతలపూడి, ప్రగడవరం, రాయప్రోలు వంటి తదితర ప్రాంతాలనుండి శ్రీరాముల కళ్యాణం కనులవిందుగా గాంచేందుకు భద్రాచలం చేరుకోవడానికి కుటుంబసమేతంగా బయలు దేరామన్నారు. మార్గమధ్యంలో ఆయా గ్రామాలలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు, రామభక్తులు అందించే సాత్విక ఆహారాన్ని తీసుకుంటూ, వీలుగా ఉంటే రాత్రి సమయాలలో దగ్గరలో ఉన్న ఆలయాలలో సేద తీరుతూ పాదయాత్ర ద్వారా చేరుకుంటున్నామన్నారు. ఈ విధంగా గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయి తీగా ఈ యాత్ర చేస్తున్నామని అన్నారు. తిరిగి భద్రాచలం నుండి వచ్చేసమయంలో నేరుగా బస్సుల ద్వారానే తమతమ గ్రామాలకు చేరుకుంటామని తెలిపారు. ఇలా చేయడం వలన తాము మ్రొక్కిన మ్రొక్కుబడులు తీర్చుకోవడమే కాకుండా ఎంతో శుభఫలాలు అందుతాయని భక్తుల విశ్వాసంగా పేర్కొన్నారు. పలువురు పట్టణ ప్రముఖులు పాదచారులకు మజ్జిగ, డ్రింక్స్ ,టిఫిన్స్ అందించారు.

# రైఫనింగ్ చాంబర్' నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోధకాలు

**-బుగ్గపాడు ఫుడ్ పార్క్‌లో నిర్మాణాలపై పర్యవేక్షణ లోపం- తిరిగి చూడని ఇంజనీరింగ్ అధికారులు - గుత్తేదారుదే రాజ్యం**



సత్తుపల్లి,మార్చి 26,(ప్రభాతవార్త): వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న రైతాంగానికి నిరుద్యోగులైన యువకులకు ఎంతో ఉపయోగకరంగా ఉటుందని అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సూచనల మేరకు నాటి మాజీ శాసన సభ్యులు జలగం వెంకట్రావులు సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామంలో 100 ఎకరాలకు పైగా రైతుల భూములు కొనుగోలు చేయడం జరిగింది. ఇట్టి భూములలో పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సంస్థ (టిఎస్ ఐఐసి) కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు పలు రకాల భవన, షెడ్ల నిర్మాణాలు రూ. 100 కోట్లకు పైగా ఖర్చు చేశారు. కోట్లాది రూపాయాల నిధులు వెచ్చించి నిర్మించిన ఈ పారిశ్రామిక సదుపాయాలు నిరుపయోగంగా, ఎ ఒకరు పనిరాకుండా ఉండటమే కాకుండా అసాంఘీక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే ఆవరణలో ఓ ప్రైవేటు కంపెనీ గుత్తేదారు వివిధ పనుల నిర్మాణాలకు రూ. 7 కోట్ల విలువగల పనులు చేపట్టడం జరిగింది. ఇందులో రూ.1 కోటి 60 లక్షల అంచనాతో రైఫనింగ్ చాంబర్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ చాంబర్‌లో రైతులు పండించే మామిడి, సపోట, అరటి తదితర పండ్ల రకాలను కార్బైట్ లేకుండా ఈ చాంబర్‌లో 160 మెట్రిక్ టన్నుల వరకు పండ్లను మగ్గపెట్టేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి చాంబర్ నిర్మాణాలు ప్రారంభం దగ్గర నుంచి సబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోయసరికి గుత్తేదారు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్థులు మరియులు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ చాంబర్ నిర్మాణాల ఫ్లోర్‌లో గ్రావెల్ నింపాల్సి ఉండగా, చుట్టు పక్కల పొలాలలో దుబ్బ, ఇసుకను పోగు చేసి తీసుకొచ్చి గుత్తేదారు నింపుతున్నాడని ఆరో పిస్తున్నారు. రైతులు పండించే వివిధ రకాల పండ్లను మాగపట్టేందుకు ఉపయోగపడే ఈ చాంబర్ దీర్ఘకాలికంగా రైతులకు తోడ్పాటునివ్వాల్సిం ఉంది. ఆదిలోనే నిర్మాణాల తీరుపై అవినీతి అక్రమాలు జరుగుతుండటాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. చాంబర్‌ఫ్లోర్‌లో దాదాపు 3మీటర్ల మేర గ్రావెల్స్‌లో నింపాల్సి ఉండగా, లూజ్ దుబ్బ పోసి గుత్తేదారు చేతులు దులుపుకున్నాడని, దీని గ్రావెల్ లీడ్ గండుగులపల్లి గుట్టను ఇచ్చినప్పటికీ గుత్తేదారు దీనిని విస్మరించి పక్కనే ఉన్న పొలాలలో మట్టితో నింపాడని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఫుడ్ పార్క్ ఆవరణలో దాదాపు రూ. 7 కోట్ల అంచానతో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను పరిశీలించాల్సిన టిఎస్ ఐఐసి ఇంజనీరింగ్ అధికారులు 200 కి. మీటర్ల మేర దూరంలో ఉండటం, వారు చుట్టపు చూపుగారావడం వల్ల ఈ పనులపై పర్యవేక్షణ కొరవడటంతో ఇది గుత్తేదారుకు కలిసి రావడంతో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నాడని ఇట్టి పనులపై ఇప్పటికైనా సంబంధిత శాఖ ఇంజనీరింగ్ శాఖ అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించి క్వాలిటీతో నిర్మాణాలు చేపట్టాలని వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

# సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభోత్సవం



మరిపెడ, మార్చి26, (ప్రభాతవార్త) ఉల్లెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయం, ముత్యాలమ్మ దేవాలయాలను ఆదివారం శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్,సునిత దంపతు లు, ప్రముఖ వ్యాపారవేత్త తవిసి వీరభద్రం ,సుజాత దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, గోపూజ, జలాధివాసం, గణేష్‌హోమం, సకల దేవతల ఆరాధన, రామచంద్రస్వామి యజ్ఞం, ముత్యాలమ్మతల్లికి విశేష అభిషేకం తిదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య సేవ్యానాయక్, వీరమల్లు, దార ఆనంద్, గ్రామపెద్దలు చలమల్ల శ్రీనివాస్‌రెడ్డి, మోర చినవెంకన్న, బొడ్డు వెంకన్న, సోమ సత్యం, లక్ష్మీనారాయణ, భద్రయ్య, పెదవెంకన్న, అలువాల వెంకన్న, ఎంపిటిసి భూక్య జ్యోతిరామూర్తినాయక్, తిరుమలరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజాపోరుయాత్రకు సిపిఐ శ్రేణుల స్వాగతం

కురవి, మార్చి26, (ప్రభాతవార్త) ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అందుకే సిపిఐ పార్టీ ప్రజాపోరుయాత్రను చేపట్టిందని ప్రజాపోరుయాత్ర కన్వీనర్ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం యాత్ర మండలకేంద్రానికి చేరుకున్న సందర్భంగా సిపిఐ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, రాజ్‌కు మార్, ఇందునూరి జ్యోతి, పంజాల రమేష్, పొగుల శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్ పాల్గొన్నారు.




## శ్రీరామనవమికి గ్రామాలలో ఏర్పాట్లు

దమ్మపేట రూరల్ ,మార్చి26 (ప్రభాతవార్త) : ఈనెల 30వతేదీన జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు గ్రామ గ్రామాలలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పల్లె గ్రామాలలో ముఖ్యంగా భక్తులు అడవినుండి కలపను తెచ్చి ,తాటాకు చలువ పందిళ్ళు వేసి సాంప్రదాయపద్ధతిలో కళ్యాణ పందిరిలు వేస్తున్నారు. రంగువారిగూడెం, మారప్పగూడెం, మందలపల్లి, పెద్దగొల్లగూడెం గ్రామాలలో కళ్యాణ సమయానికి నూతన ఆలయాలు నిర్మించి భక్తులు సిద్దంగా ఉన్నారు. ఆలయాలు లేని గ్రామాలలో తాత్కాలికంగా పందిరులు వేసి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిపించుకోవడానికి భక్తులు ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే పట్టణాలలో, గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి ప్రచార మైకులతో హోరెత్తిస్తున్నాయి. మరొక ప్రక్కన రహదారి వెంబడి రామరామ అంటూ ఆంధ్ర నుండి భక్తులు పాదయాత్రచేస్తూ స్థానికులను ఆకట్టుకుంటున్నారు. వారికి వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా కార్యకర్తలు మజ్జిగ, డ్రింక్స్, టిఫిన్ వంటివి అందిస్తూ సేవచేస్తున్నారు. పట్టణానికి చెందిన మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిన్నశెట్టి సత్యనారాయణ తన కుటుంబసభ్యులతో శ్రీరామనవమి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా హిందూ సాంప్రధాయ పండుగలన్నీ కరోనా విపత్కర సమయం నుండి విముక్తి పొందిన తర్వాత ఎక్కువగా జరుగుతున్నాయని తెలుస్తుంది.

## భద్రాచలం పాదయాత్ర భక్తులకు వైద్య పరీక్షలు



అశ్వారావుపేట టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు గాను ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలువురు భక్తులు పాదయాత్రగా వెళ్తున్నారు. ఆదివారం భక్తుల పాదయాత్ర అశ్వారావుపేటకు చేరుకుంది. శ్రీరామ నామ స్మరణతో వెళ్తున్న భక్తులకు స్థానిక గ్రామ శివారులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అదే విధంగా భక్తులకు దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేశారు.

## గుమ్మడవల్లిలో ఉచిత వైద్యశిబిరం

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): అశ్వారావుపేటకు చెందిన శ్రీ మల్లి స్పెషాలిటి వైద్యశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుమ్మడవల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈశిబిరంను సర్పంచ్ కొడిమి సీత ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ పూర్ణచంద్, భవ్య సుధ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా వారికి ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతిరావు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పట్ల బిజెపిది అనైతిక చర్య

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): సూరత్ కోర్టు తీర్పును సాకుగా చూపి రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అనైతిక ప్రజాస్వామిక చర్య అని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మియాజానీ భవన్‌లో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి రాహుల్ పట్ల వ్యవహరించిన తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయన్నారు. న్యాయస్థానాలు తీర్పుల విషయంలో గతంలో అనేక ఘటనలు జరిగాయని కాని తీర్పు వచ్చిన 24గంటల్లో పార్లమెంటరీ వ్యవస్థ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం రాజకీయ కక్ష సాధింపేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రఫీ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళకు నాలుగు చక్రాల బండి వితరణ



వైరా, మార్చి26,(ప్రభాతవార్త):
లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం లయన్ పిఎంజెఎఫ్ నంబూరి మధు విడిజి2 నాలుగు చక్రాల బండిపై పండ్ల వ్యాపారం చేసుకొని జీవించుటకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఒక పేద మహిళ షేక్ జువేదబేగం దుద్దెపూడి అను ఆమెకు రూ.10వేలు విలువ కలిగిన నాలుగు చక్రాల బండిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, పిఎంజిఎఫ్ పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, చింతనిప్పు వెంకయ్య, వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ మిట్టపల్లి సత్యంబాబు, రామాలయం దేవస్థానం చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూరినత, నాళ్ళ నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవరినత, కాటేపల్లి రామకృష్ణ, మహిళా సభ్యులు నంబూరి విజయరాణి, చింతోజు సీత, కన్యధారి హనుమాయమ్మ, సిహెచ్.వాసవి తదితరులు పాల్గొన్నారు.

## మోదుగు వెంకట్‌ను పరామర్శించిన సిపిఐ నాయకులు

వైరా, మార్చి26,(ప్రభాతవార్త):



వైరాలో సిపిఐ నాయకులు మోదుగు వెంకట్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ వెంకట్ ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఎర్రబాబు, యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, గంజినబోయిన తిరుమలయ్య, కొండా రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఉచితంగా కంటి ఆపరేషన్‌లు



వైరా, మార్చి26,(ప్రభాతవార్త):
వైరాలో లయన్ కాపా గోపాలరావు, ఆదిలక్ష్మి లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఆదివారం రోజు ఉచితంగా అశ్వారావుపేట వైరాకు చెందిన 5 మంది పేషెంట్స్‌కు డాక్టర్ కాపా మురళీకృష్ణ కంటి ఆపరేషన్స్ నిర్వహించారు. ఐదుగురికి లయన్స్ హాస్పిటల్ నిర్వాహకులు పుల్లరు శాయమ్‌బాబు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్‌లకు స్తోమత లేని వారు మురళీకృష్ణని సంప్రదించగా వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వారికి డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆపరేషన్స్ నిర్వహించారు. వారికి తగిన ఏర్పాట్లు చేశారు. కంటి వెలుగును ప్రసాదించిన ధాతకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం

వైరా, మార్చి26,(ప్రభాతవార్త):



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం క్రింద ఉచిత అల్పా హారం ధాత సైదిరెడ్డి, రామకృష్ణా రావు, రిటైర్డ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ రత్నకుమారి వైరా వారు ఆదివారం వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో సుమారు 200 మందికి ఉచిత అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు,పిఎంజెఎఫ్ నంబూరి మధు, చింతనిప్పు వెంకయ్య, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, అబ్బూరి రమేష్, వనమా వెంకటేష్, లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్న పంటపై ఆసక్తి కనబరుస్తున్న రైతులు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 26
సింగరేణి మండలంలో పలు ప్రాంతాలలో రైతులు జొన్న పంట సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అనేక గ్రామాలలో ఖరీఫ్ సీజన్ తరువాత మెట్ట పంటగా జొన్న సాగుచేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో నీటి సమస్య లేకుండా స్వల్ప వ్యవధిలోనే జొన్న పంట దిగుబడి రావటంతో అనేక మంది రైతులు గత 30 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాలలో జొన్న పంట విరివిగా పండేది. అలనాటి రోజులను గుర్తు చేస్తూ రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు మిర్చి, పత్తి పంటలు సాగు చేసి భారీ నష్టాలకు గురౌతున్న క్రమంలో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందేందుకు జొన్న సాగు ఉపయోగపడుతుంది. ఇటీవల కాలంలో పంటలపై కోతుల మూక పడి నష్టాన్ని చేకూరుస్తున్న క్రమంలో ఈ జొన్న సాగు ఈ ప్రాంతాలలో ప్రత్యేకతను సంతరించుకుంది.


## అన్ని హంగులతోరూపుదిద్దుకుంటున్న గాంధీపురం రైల్వే స్టేషన్



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 26
కొత్తగూడెం-డోర్నకల్ రైల్వే మార్గంలో గాంధీపురం రైల్వే స్టేషన్ అన్ని హంగులతో రూపుదిద్దుకుంటుంది. గతంలో గల గాందీపురం స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలో చర్లపల్లి వద్ద రైల్వే స్టేషన్ పనులు చివరిదశకు చేరుకున్నాయి. కొత్తగా రెండు ట్రాకుల నిర్మాణం పూర్తయింది. దీనిలో భాగంగా శనివారం ఒక ట్రాక్‌పై ట్రయిల్ రన్ నిర్వహించారు. స్టేషన్ సిగ్నలింగ్ వ్యవస్థ ప్రారంభించడంతో స్టేషన్ మాస్టర్ ఇతరులు విధులు నిర్వహిస్తున్నారు. స్టేషన్‌కు సంబందించి అన్ని పనులు పూర్తయితే గాంధీపురం స్టేషన్ ప్రారంభం కానుంది. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న స్టేషన్‌కు ఆర్ అండ్ బి రోడ్డు వరకు రహదారి మార్గం వేయనున్నారు.

## జానకిరామ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

కామేపల్లి, మార్చి 26 (ప్రభాతవార్త ):






కామేపల్లి మండలం రామకృష్ణాపురం సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షులు జర్పల రామారావు కుమారుడు డాక్టర్ జర్పల జానకిరామ్‌కి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జానకిరామ్‌కి శుభాకాంక్షలు తెలపడంతో ఆశ్యాపురంతో పాటు కామేపల్లి మండలంలో ముఖ్యంగా బీజేపీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది.అదే విధంగా జానకిరామ్‌కు మండల వాసులు,గ్రామస్తులు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. .

## సావిత్రి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, మార్చి 26, ప్రభాతవార్త
ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బోడా సావిత్రి పెద్దకర్మ స్థానిక సప్తపది ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై సావిత్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి మనోహర్ నాయుడు, చెక్కిలాల మోహన్‌రావు, వంగా దాము, వంగా గిరిజాపతి, కోమటి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## కిషన్ నాయక్‌కు ఘన నివాళి



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 26
మండల బిఆర్ఎస్ యూత్ మాజీ మండల అధ్యక్షులు అజ్మీర యుగందర్ నాయక్ తండ్రి కిషన్‌నాయక్ మృతి చెందడంతో ఆదివారం బిఆర్ఎస్ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, దేగల ఉపేందర్, యర్రబెల్లి రఘు, బానోతు కోటి, నాగేంద్రబాబు, భూక్యా రాంకిషోర్‌నాయక్, జర్పల ధోనీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విజయా బాయి పర్యటన

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 26



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలోగల కోటమైసమ్మ అమ్మవారిని ఆదివారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు విజయాబాయి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉసిరికాయలపల్లి ఇస్లావత్ అమృత్ కాంతి నందగిరి సత్యనారాయణ, రెడ్డబోయిన శ్రీనివాస్, పోలంపల్లి అజ్మీర కిషన్ నాయక్, భాగ్యనగర్ తండాలో గుగులోతు గీత, ధారావత్ స క్రానాయక్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించి మంచి రోజులు వస్తాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, సింగరేణి సర్పంచ్ అదెర్ల స్రవంతి, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, మాన్‌సింగ్, ఉపేందర్, సింగరేణి ఉపసర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా సభకు తరలిన కాంగ్రెస్‌శ్రేణులు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 26
ఖమ్మం జిల్లా వైరాలో ఆదివారం హాత్ సే హాత్ జోడో పాదయాత్ర బహిరంగసభకు సింగరేణి మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, దారావత్ భద్రునాయక్‌లు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు హాత్ సే హాత్‌జోడో కార్యక్రమానికి నియోజకవర్గంలో మంచి స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భూక్యా పార్వతి, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పొలగాని శ్రీనివాసరావు, వీరన్న, లక్ష్మణ్, మోహన్, రవి, బాలు, సుశీల, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మీయ సమ్మేళనానికి అపూర్వ ఆదరణ





**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-89 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే చోటకు హాజరై గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆనాడు పొట్టి నిక్కర్లు, ఆఫ్ లంగాలతో పాఠశాలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు నేడు అమ్మమ్మలు, నాయనమ్మలై హాజరు కావడంతో ఆనాటి చిలిపి గుర్తులను కూడా గుర్తు చేసుకున్నారు. గురు శిష్యుల సంబంధాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ఆదివారం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శిష్యులు పుష్పాలతో స్వాగతం పలికిన తీరు చూస్తే ఆ ప్రాంగణం పులకరించి పోయింది. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులు కూడా తమ శిష్యులు గురువులుగా విధులు నిర్వర్తిస్తుండగా మరి కొందరు వివిధ రంగాల్లో స్థిరపడిన తీరును చూసి గర్వించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో సహా హాజరు కాగా ఎంఇఓ ఎన్. దామోదర ప్రసాద్ జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంలో మొక్కా రాంబాబు, జి.నారాయణ, బుస్సా పురుషోత్తం, దగ్గుల కరుణాకర్‌రెడ్డి, షేక్ జానిపాషా, షేక్ అన్వర్, తొండపు రవి, ఎముకపాటి దర్గయ్య, పోలూరి నాగేశ్వరరావు, కోపెల అప్పారావు, దేవిశెట్టి లలిత, పద్మ, దగ్గుల నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠపరచడంలో

# కార్యకర్తల పాత్ర క్రీయాశీలకం

**- కార్యకర్తల కుటుంబ శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంది**

**-బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ప్రమాద భీమా చెక్కు పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర**



**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబ శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ముల్లంగి ముత్తారావు ప్రమాదంలో మృతిచెందగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో పార్టీ నుండి ప్రమాద భీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును నామిని అయిన మృతుని భార్య రాధాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి స్వగృహంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, అన్ని విధాలుగా అండగా నిలిచిన ఏకైన నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని, బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే గట్టి పునాది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమాలో సభ్య త్వం పొందడంతో భీమా పథకం క్రింద మంజూ రైన రూ. 2 లక్షల చెక్కును వారి కుటుం బ సభ్యులకు అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల స్థాయి నుంచి పార్టీని పటిష్ఠపరచడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీల కమైందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. కార్యకర్తల కుటుంబ శ్రేయస్సు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలో భరోసా నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు కువ్వారపు విజయరావు, అంకిరెడ్డి అనూష వెంకటరెడ్డి, న్యాయవాది పప్పుల రత్నాకర్, వడ్లమూడి నాని, మెరుగు సంతోష్, చిల్లిముంత వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త**

కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చిలో విచారణ గురువులు ఫాదర్ విన్సెంట్ తపస్ కాల ఆరాధన శ్రమల కాలంలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్త సేకరణ నిమిత్తం ఆదివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. కల్లూరులో తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతో మంది తమ వంతు సహాయంగా బ్లడ్ డొనేషనల్ క్యాంపులు నిర్వహించి ప్రాణాలను కాపాడటం ఎంతో అభినందనీయం అని, అలాగే శ్రమల కాలంలో ఉపవాసం ఉంటూ రక్తాన్ని దానం చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవ. ఫాదర్ బొల్లికొండ జయరాజు, అనుశ్రీ ఎమర్జెన్సీ జనరల్ హాస్పటల్ కంచికచర్ల డాక్టర్ సురేష్‌బాబు, అపెక్స్ మల్టి స్పెషాలిటి ఖమ్మం రమేష్ కళ్యాణపు, ఏకెవి రామన్, అపెక్స్ మల్టీస్పెషాలిటి ఖమ్మం పిపా హాస్పటల్ డాక్టర్, డాక్టర్ అస్మా స్త్రీల వైద్య నిపుణులతో పాటు కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలెపు రామారావు, కల్లూరు సొసైట ఈచైర్మన్ బోబోలు లక్ష్మణరావు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వం ‌రావు, కల్లూరు మండల రైతు సమన్వయ కమిటి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, ప్యారిస్ కమిటి ప్రెసిడెంట్ యనమాల రవీంద్ర, కార్యదర్శి కోట కిరణ్‌కుమార్, లిటిల్ ఫ్లవర్ చర్చి సిస్టర్లు, మరియదళం సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన పొంగులేటి



**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్న తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులను ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సన్మానించారు. సర్పంచ్‌కు అవార్డు రావడం పట్ల అభినందనలు తెలియజేస్తూ పూలమాలతో సన్మానించి సత్కరించారు. అవార్డు రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు, యరమల వెంకటేశ్వరరెడ్డి, ఎర్రి నరసింహారావు, వార్డు మెంబర్ వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పి నేత భట్టి ప్రజా సంకల్ప దీక్ష



**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధిపై అనర్హత వేటుకు నిరసనగా సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ యాత్రలో భాగంగా ఆదివారం ప్రజా సంకల్ప దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, కటికి నరసింహారావు, భూక్యా అంజయ్య, షేక్ జమాల్, ఎక్కిరాల గోపయ్య, తేళ్ళపుట్టి నాగేశ్వరరావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపి పొంగులేటి



**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

ఇటీవల వివాహం చేసుకున్న మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి, లక్ష్మీప్రసన్న దంపతులను ఆదివారం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రమల వెంకటేశ్వరరెడ్డి, ఎర్రి నరసింహారావు, లక్ష్మారెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పాప విముక్తి కలగాలంటే ఏసుక్రీస్తును నమ్ముకోవాలి

### సువార్త దండయాత్రలో ఫాస్టర్ రూబేన్

*చింతకాని, మార్చి 26, ప్రభాతవార్త :*

త్వరలో 2వ రాకడ సమీపిస్తుందని ఆ సమయంలో లోకంలో ఉన్న మనుషులందరూ నశించుబోవుచున్నారని అటువంటి భయంకరమైన రాబోవు ఉగ్రత నుండి తప్పించేది ఏసుక్రీస్తు మాత్రమేపని హోరేబు మంధిరం ఫాస్టర్ ఇస్సారం రూబేను ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చింతకానిలో హోరేబు సంఘం ఆధ్వర్యంలో సువార్త దండయాత్ర నిర్వహించారు. తొలుత చింతకాని ప్రరధాన కూడలిలో బైబిల్ వ్యాఖ్యాలు చదువుతూ పాటలు పాడుతూ... ఇంటంటా కరపత్రాలు అందజేశారు. ఫాస్టర్ రూబేను మాట్లాడుతూ... పాపులను రక్షించేందుకు మనిషి కుమారుడుగా ఈ లోకానికి ఏసుక్రీస్తు జన్మించాడని ఆయన అన్నారు.



ఏసుక్రీస్తు జన్మించటం వలనే లోకానికి రక్షణ కలిగిందని ఆయన అన్నారు. ఏసుక్రీస్తు అందరికి ప్రభువని ఆయనను నమ్ముట వలన సమస్త దుర్నీతి నుండి కాపాడతాడని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం ఆయన సుత్తిస్తూ ఘనపరుస్తూ ఆరాదించాలని ఆయన కొనియాడారు. అంతే కాకుండా ఈ లోకంలో సజీవులుగా బ్రతకుతున్నామంటే కేవలం ఆయన



సిలువలో త్యాగం చేసిన ప్రాణం ద్వారానే మనిషి జీవిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. పాప విముక్తి కలగాలంటే ఏసుక్రీస్తు శిలువలో కార్చిన రక్తం వలన పరిశుద్ధులుగా మార్చబడతారని ఆయన అన్నారు. ఈ దండయాత్రలో హోరేబు సువార్త సేవకలు కాశిబోయిన జకరయ్య, సంఘస్తులు గురజాల ప్రరసాద్, గార్లపాటి కుసుమ, బండి రత్నకుమారి, శిల్వరాని, గార్లపాటి కరుణశ్రీ, బండి జకరయ్య, మల్లెల ఎస్తేరు, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజేపి అరాచకపాలనకు ప్రజలు బుద్ధిచెబుతారు

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అప్రతిష్టపాలు చేస్తున్న బిజేపి ప్రభుత్వ అరాచకపాలనకు ప్రజలు తగిన బుద్ది చెబుతారని, బిజేపి పాలనకు అంతం తప్పదని కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు వెల్లడించారు. ఆదివారం నేలకొండపలి ్లలోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు విలేకరులతో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని కుట్ర పూరితంగా రద్దు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, అమిత్‌షాలు ఇరువురు కలిసి అదాని, అంబాని వంటి బడావ్యాపారవేత్తలకు దేశాన్ని తాకట్టుపెడుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి నియంతృత్వ విధానాన్ని ప్రజలు వ్యతిరే కిస్తున్నారని ఆయన చెప్పారు. రాహుల్‌గాంధీ పై తీసుకున్న చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. రాబోయే రోజులలో బిజేపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు, కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## సాంబశివుని వర్ధంతి



*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మావోయిస్టు రాష్ట్ర మాజీ కార్యదర్శి టిఆర్ఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు కొనపురి సాంబశివుడి 12వ వర్ధంతిని సాంబశివుని అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాములు విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కడెం మల్లయ్య, పట్టణ అధ్యక్షులు పయ్యంల వెంకన్న, యాదవ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు దయా యాదవ్, పత్తెపురం యాదగిరి, పరమేష్, మల్లయ్య, సైదులు, కిరణ్, లింగన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించాలని అభ్యర్థన



*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పై అధికారుల నుండి మరియు జిల్లా అధికారుల నుండి టార్గెట్ ప్రకారం 42 లక్షలు వసూళ్లు చేయాల్సిందిగా తిరుమలగిరి పురపాలక సంఘం అధికారులకు ఒత్తిడి రావడం చేత ఇంటి పన్నుల వసూళ్లపై ఇంటి పన్నుల ఎగవేతదారులకు దండం పెడుతూ ఇంటి పన్నులు చెల్లించవలసిందిగా మర్యాదపూర్వకంగా కోరారు. లేనిచో పురపాలక సంఘం చట్టం ప్రకారం మీ ఇంటి యొక్క నల్లా కనెక్షన్ తొలగించి, మీ ఇంటిని జప్తు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి

*ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:*

యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం ప్రకాష్ గార్డెన్ సమీపంలో జాతీయ రహదారిపై రిపోర్టర్ ఆరే భాను ప్రసాద్ గౌడ్ నూతన టీ వరల్డ్ షాపును ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజం సంతోష్‌కుమార్, ఆరె పోశెట్టి సముద్రాల కల్పన, ఎల్లంల శ్రీదర్‌రెడ్డి, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు



*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. ఆదివారం తొండ గ్రామంలో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వ స్తుందని చెప్పారు. నియంత పాలనను అంతమొందించడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకు లు భూతం లింగయ్య ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరవింద్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, స్థానిక వార్డు మెంబర్లు నర్సయ్య, వెంకన్న, ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగయ్య, వెంకన్న, కిష్టయ్య, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



*ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 2న జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కమలమ్మ జనార్దన్ పంక్షన్ హాల్లో పుట్ట మల్లేష్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంకు ఏర్పాటు చేసి సమావేశంకు పల్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా మోటకొండూరు జెడ్‌పీటీసీ పల్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అద్యక్షులు ప్రధాన కార్యదర్శులు, గ్రామశాఖ అద్యక్షులు కార్యదర్శులు బాధ్యత తీసుకొని బారీ జన సమీకరణతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ మొగులగాని మల్లేషం, మాజీ జెడ్‌పీటీసీ బొట్ల పరమేశ్వర్‌లు బేతి రాములు, రాయపురం నర్సింహులు కందుల శ్రీకాంత్, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, యూత్ పూల శ్రవణ్, ఎస్‌కే మహమ్మద్, పల్లె మహేస్, జింకల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు



*తిరుమలాయపాలెం, మార్చి 26 ప్రభాతవార్త:*

బాల్యంలో తమతో కలిసి చదివిన స్నేహితునికి ఆర్థిక సహాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు కొందరు పూర్వ విద్యార్థులు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలపాలై ఖమ్మం కిమ్స్ హాస్పిటల్లో సుమారు నెలరోజుల పాటు చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం తమతో కలిసి చదువుకున్న స్నేహితునికి కష్టం వచ్చిందని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు చల్లా వెంకటేశ్వర్లు, కుసుమ సురేష్, వేగినాటి రంగారావు, సొంటి వెంకటేశ్వర్లు, గోకినపల్లి ఉషయ్యలు ఆదివారం ప్రవీణ్‌ను ఆయన నివాసంలో కలిసి సుమారు 22 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్టాల్లో ఉన్న స్నేహితులకు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు.

## పిఎసిఎస్ మాజీ చైర్మన్‌కు పరామర్శ

*తొర్రూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యానికి గురై గుండె సంబంధిత కారణాలతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ నకిరేకంటి కొమురయ్యను బిఆర్ఎస్‌జిల్లా జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ నాయకులతో కలసి పరామర్శించారు. కొమురయ్యకు రూ.10వేల ఆర్థికసాయం అందజేసి త్వరితగతిన కొలుకోని మళ్లీ బీఆర్ఎస్ పార్టీ కార్యాక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో శ్రీనివాస్‌వెంట ఎంఎస్ బాను, పిఎసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్‌రాజు, పుష్పనాథం, తదితరులు ఉన్నారు.

## బిఎస్పి కార్మికవిభాగం జిల్లా అధ్యక్షులుగా ఐనాల

*మరిపెడ, మార్చి26, ప్రభాతవార్త*

బహుజన సమాజ్ పార్టీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఐనాల పరశురాములును నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ చొల్లేటి మహేష్‌బాబు ఆదివారం తెలిపారు. పరశురాములు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇతర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరిని కలుపుకొని ఉద్యమిస్తామన్నారు.

# పరవశింప చేసే పర్ణశాల

-ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో చారిత్ర ఇతిహాస ఆనవాళ్ళు ఎన్నో..
-పర్ణశాల సందర్శనం ఆహ్లాదకరం
-సీతారాముల వనవాసం ఆనవాళ్ళు పర్ణశాల సొంతం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పిలువబడుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రం భక్తులను పరవశింపజేసే క్షేత్రంగా పేరుగాంచింది. భద్రాచలానికి 35 కిలోమీటర్ల దూరంలో దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి నిత్యం అనేకమంది యాత్రికులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని వెళ్తుంటారు. శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి వనవాసానికి వెళ్ళిన సమయంలో వనవాసం చివరి రెండున్నర సంవత్సరాలు పర్ణశాల ప్రాంతంలో గడిపినట్లు గత పూరాణాలు చెపుతున్నాయి. శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో తన చివరి మూడు సంవత్సరాలు వనవాస కాలం చేసేందుకు సరైన ప్రదేశాన్ని ఎంపిక చేసి తెలప వలసిందిగా అగస్త్యమునిని అర్థించాడు. అప్పుడు అగస్త్యముని శ్రీరామచంద్రుడితో చెపుతూ గౌతమీ నదికి ఉత్తరాన వెళ్తూ ఐదు మర్రి చెట్లు కలిసి ఉన్న ప్రాంతా న్ని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతంలో వనవాసాన్ని పూర్తి చేయాల్సిందిగా తెలువగా శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై పవిత్ర గోదావరి నదీ తీరం వెంట వెళ్తు పర్ణశాల వద్ద ఐదు మర్రిచెట్లు కలిసి ఉన్న ప్రాంతాన్ని గుర్తించాడు. ఆ ప్రాంతం అంతా దట్టమైన అడవితో కూడుకుని ఉంది. శ్రీరాముడు తమ్ముడిని ఆజ్ఞాపించి ఈ మర్రిచెట్లలో ఉన్న ప్రాంతంలో నివాసం ఉండుటకు కుటీరం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశిస్తాడు. దీంతో లక్ష్మణ స్వామి అడవిలో ఉన్న వెదురు బొంగులతో కుటీరాన్ని నిర్మిస్తాడు. అప్పటి నుండి అది పంచవటి కుటీరంగా పేరుగాంచింది.

**-పురాణ ఘట్టాల ఆనవాళ్ళు ...**

పురాణాలలో చెపుతున్న విధంగా శ్రీసీతారామ చంద్రస్వామి వారు వనవాస సమయంలో పర్ణశాలలో సంచరించినట్లు చారిత్రక ఆనవాళ్ళు ఎన్నో భక్తులకు దర్శనమిస్తుంటాయి. పర్ణశాలలో సీతవాగు వద్ద సీతమ్మ వారి నారచీరల ప్రదేశం సీతవాగు, వాగులోని పసుపు, కుంకుమ రాళ్ళు, శ్రీరాముని రాతి సింహాసనం, సీతమ్మ వారి నారచీరలు ఆరబెట్టె రాత్రిపై ఉన్న ఆనవాళ్ళు, సీతారాములు ఆడుకుంటున్న వామన గుంటలు, శ్రీరామచంద్రులు ఆజానభాహుడు అని తెలిపే విధంగా శ్రీరామచంద్రుడు కుర్చున్న రాత్రి సింహాసనం, సూర్పనక సంచరించిన ప్రాంతం ఇలా చెప్పుకుంటూ పోతే పురాణాలలో చెప్పిన విధంగా ఎన్నో చారిత్రక ఆనవాళ్ళు పర్ణశాలలో భక్తులకు దర్శనమిస్తుంటాయి.

**-సీతవాగు ప్రత్యేక**

పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతవాగుకు ఒక ప్రత్యేక ఉంది. సీతమ్మవారు శ్రీరామచంద్రుడిని వేడుకుంటూ తనకు ప్రత్యేక స్థానం ఆచరించే వీలుగా ఒక ప్రదేశాన్ని చూడాలని, అక్కడ నీటి సౌకర్యం కల్పించాలని శ్రీరామచంద్రుడికి వేడుకోగా ఈ విషయాన్ని తమ్ముడైన లక్ష్మణస్వామికి తెలుపగా లక్ష్మణుడు పర్ణశాల సమీపంలోని తూర్పుభాగాన ఒక గుట్టకు భాణాన్ని సందిస్తాడు. ఆ బాణం గుట్టకు తగలగా ఆ గుట్టలోని రంధ్రం ఏర్పడి నీటి ప్రవాహం బయటకు వస్తూ ఆ ప్రవాహం పర్ణశాల మీదుగా వెళ్తుంటాయి. ఆ వాగునే సీతవాగు అని అంటుంటారు. ఈ సీతవాగులో సంవత్సరం పొడుగునా నీరు ప్రవహిస్తుంది. సీతమ్మవారు ఆ సీతవాగులో స్నానం చేసి సమీపంలోని రాతిపై నారచీరలను ఆరబెట్టుకునేది. ఆ నారచీరలు ఆరబెట్టిన సమయంలో నారచీరల యొక్క ఆనవాళ్ళు, అచ్చులు నేటికి రాతిబండపై దర్శనమిస్తుంటాయి. అలాగే ఆ సీతవాగులోని పసుపు, కుంకుమ రాళ్ళు కూడా లభ్యమవ్వడం ఆ సీతవాగు ప్రత్యేకత. ఇలా ఎన్నో చారిత్రాత్మక ఆనవాళ్ళను పర్ణశాలకు వచ్చే భక్తులు తిలకించి పరశించిపోతుంటారు.

**-భద్రాచలం మాదిరిగానే శ్రీసీతారాముల కళ్యాణం**

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఏ ముహుర్తాన నిర్వహిస్తారో .. అదే ముహుర్తానికి పర్ణశాలలో కూడా శ్రీసీతారాములచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి రోజున శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించేందుకు దేవాలయ అధికారులు, మండల ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా సమీప ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి కూడా భద్రాచలం వచ్చే భక్తులు పర్ణశాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. అలాగే పర్ణశాలలోని దేవాలయ సమయంలో గోదావరి నదీ తీరం వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి బోట్ షికారు కూడా చేస్తూ ఆ వాతావరణంలో ఆహ్లాదకరంగా పర్ణశాలలో గడిపి తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్తుంటారు.

## సాయిబాబాకు ముత్యాల స్వర్ణ హారం బహూకరణ



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త: భద్రాచలం కాలేజీ సెంటర్‌లోని సాయి బాబాకు ఆదివారం 25వేలు విలువ చేసే ప్రత్యేక ముత్యాల స్వర్ణహారన్ని గుంటూరు సమీపంలోని మగళగిరి చెందిన మండ్య శ్రీనివాస్ అనే దాత కానుకుగా సమర్పించారు. నూతన పట్టు వస్త్రాలను అందించారు. ప్రతి గురువారం ఈ హారాన్ని, పట్టు వస్త్రాలను సాయిబాబాకు అలంకరించాలని దాత కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గా స్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్, సరిత, ఆలయ కోశాధికారి కుంచాల రమేష్, డింపుల్, సాకేత్, కార్తికేయ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని జానంపేట ఎంపీటీసీ పోలిశెట్టి హరీశన ఆధ్వర్యంలో ఎంపీటీసీ పరిధిలోని పంచాయతీలలోని యువతతో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీ హరీష్ మాట్లాడుతూ.. గ్రామాలలోని ప్రజలకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్యలు పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు గాండ్ల అశోక్, అనిల్, శశికాంత్, సంకీర్త, అరుణ్, దొరబాబు, కళ్యాణ్, సాయి, కన్నారావు, వినయ్, సురేష్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్14 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార యాత్ర ప్రారంభం

ప్రజాస్వామ్యం కాపాడుకోవాలి
ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్న బిజెపి ప్రభుత్వం
కందాల ఉపేందర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి
విలేకరుల సమావేశంలో బాగం హేమంతరావు, పోటు ప్రసాద్



వైరా, మార్చి26,ప్రభాతవార్త: ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఏప్రిల్14 నుండి దేశవ్యాప్తంగా నెలరోజులపాటు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమా లు నిర్వహించాలని సిపిఐ జాతీయ కమిటీ నిర్ణయించడం జరిగిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. ఆదివారం వైరాలో సిపిఐ కార్యాలయంలో జరిగి న మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్య దర్శి పోటు ప్రసాద్‌తో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏప్రిల్14 నుండి 21 మండలాల్లో ప్రచార జాత నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రచార యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి రాకుండా చేయడంలో అందరూ ఏకమవ్వాలని, నరేంద్ర మోడీ పరిపాలన 9 సంవత్సరాల కాలంలో చమురు నూనె, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం జరిగిందని, ప్రజలకు ఇచ్చే ఒక్క హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని, సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం బిజెపి ప్రభ అమ్మి వేస్తుందన్నారు. మరల బిజెపి అధికారంలోకి వస్తే దేశం చీకటిమయంగా మారిపోతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తామని చెపనవడం జరిగిందన్నారు.బిజెపికి వ్యతిరేకంగా పోరాడే అందరిని కలుపుకొని పోవడమే వామపక్ష పార్టీల ధ్యేయం అన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీలు ఐక్యంగా కలిసి రాబోయే ఎన్నికల్లో గెలుపు ధ్యేయంగా పనిచేయడం జరిగిందని, అదే విధంగా రాష్ట్రంలోనే రుణమాఫీ, రైతుబంధు, దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళపై కూడా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్14 నుంచి జరిగే సిపిఐ ప్రచార యాత్ర ఖమ్మం జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటిం చడం జరుగుతుందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిసున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రభుత్వం వ్యతిరేక పాలన విధానాలు తెలుపుతూ ప్రచారం జరుగు తుందని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజానయంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, తాను గెలిచింది సిపిఐ పార్టీ ఓట్లతోనే అని మరిచిపోవద్దని గుర్తుపెట్టు కోవాలన్నారు. వామపక్ష పార్టీలు ఎప్పుడు ఉని కిని కోరుకోవడం జరగదని, వామపక్ష పార్టీలు ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటాయని అర్థం లేకుం డా మాట్లాడే కందాల ఉపేందర్‌రెడ్డి బేషరతుగా వామపక్ష పార్టీలకు క్షమాపణ చెప్పాలని పోటు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బాబు, దొండపాటి రమేష్, యామాల గోపాల రావు, రంజిత్, వేములకొండ రమేష్, భరత్, మూడు మండలాల సిపిఐ కౌన్సిల్ సభ్యులు, మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం.. రామమయం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేలాది సంఖ్యలో భక్తులు శ్రీస్వామి వారిని దర్శిం చుకున్నారు. భక్తులం దరూ జై శ్రీరాం .. జై జై శ్రీరాం అంటూ నామజపం చేశారు. దీంతో దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామ నామంతో మారుమ్రోగింది. అనేకమంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా అంతరాలయ అర్చన, సువర్ణపుష్ప అష్టోత్తర శతనా మార్చన (మూలవరులకు), శ్రీస్వామి వారి అంతరాలయ అభిషేకం, దేవస్థానం ఆవరణం లోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామరక్షాపూజ పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణలోని అనుబంధ ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని,భద్రమహర్షి సన్నిధిని తిలకించారు.

**-వైభవోపేతంగా జరిగిన శ్రీరామయణ మహాక్రతువు**

భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుక ఆదివారం 12కుండడములతో శ్రీ రామాయణ మహాకృతువును 118 మంది రుత్వి కులు నాలుగవరోజు వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 7 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థ గోష్టి, 8.30 గంటలకు శ్రీరామాయణ మహా క్రతువు, (చతుర్వేదహవనములు, శ్రీ రామాయణ హవనము, శ్రీ రామ షడక్షరీ, నారాయణ అష్టాక్షరీ మంత్ర హోమములు, 11 గంటలకు సంక్షేప రామాయణ సామూహిక పారాయణము, 11.30 గంటలకు నిత్య పూర్ణాహుతి, పురోడాశ, ప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర సామూహిక పారాయణము 6 గంటలు శ్రీ రామయణ మహాక్ర తుహోమములు, రాత్రి 7 గంటలకు వేదిక వద్ద శ్రీరామయణ ప్రవచనము, రాత్రి 8 గంటలకు నిత్య పూర్ణాహుతి, ఆవధారయల, ప్రసాద వినియోగము నిర్వహించారు. దేవస్థానం లోని ఇష్టియాగశాల వద్ద శ్రీరామాయణ మహా క్రతువులో అంతర్భాగముగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు శ్రీసుదర్శనేష్టి యాగం వైభ వోపేతంగా నిర్వహించారు. ఈ యాగంలో పాల్గొనుట వలన అభయ ప్రాప్తికై, సకల భీష్టసిద్ధి కలుగుతుందని వేద పండితుల తెలియజేశారు. అదేవిధంగా సాయంత్రం స్వామి వారికి అంకురారోపణ కార్యక్రమం నిర్వహించి కల్పవృక్షవాహనసేవ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.